మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజిలు - 8
సంచిక : 35 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## రంజాన్ వేడుకల్లో సీఎం రేవంత్



రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసంలో నిర్వహించిన వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

- రైతులకు నష్టం కలిగించవద్దు
- వ్యాపారులతో కుమ్మక్కయ్యే అధికారులపై కఠిన చర్యలు
- ధాన్యం కొనుగోళ్లపై పారదర్శకంగా ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన
- జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్

హైదరాబాద్ (ప్రజా మంటలు): జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై మిగతా 2లో..

## పదేళ్లు రేవంతే సీఎం

- ఆయనే మా నాయకుడు - కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరు
- బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ (ప్రజా మంటలు): బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో..

## జైల్లోనే కవిత అరెస్టు

- జ్యుడీషియల్ కస్టడీలోనే ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకున్న సీబీఐ
- సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ - అత్యవసర విచారణకు నిరాకరించిన జడ్జి



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మిగతా 2లో..

## చైనా, భారత్ శాంతియుత సంబంధాలు ప్రపంచానికి కీలకం - మోదీ


- అందుకు మాతో కలిసి రండి - మోదీ వ్యాఖ్యలపై చైనా స్పందన

బీజింగ్ (ప్రజా మంటలు): భారత్, చైనాల మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు ఈ ప్రాంతానికే కాదు, ప్రపంచానికీ కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే. మోదీ వ్యాఖ్యలపై చైనా స్పందిస్తూ.. స్థిరమైన, సత్సంబంధాలు మిగతా 2లో..



## మీ వల్ల కాకపోతే.. మాతో కలిసి రండి

- ఉగ్రవాద నిర్మూలనకు మేం సిద్ధం
- పాక్‌కు రాజ్‌నాథ్ సూచన



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఉగ్రవాద నిర్మూలన మీకు చేతకాకపోతే..మాతో చేతులు కలపండి..మేం సాయం చేస్తాం..ఉగ్రవాదాన్ని అణచివేస్తామని పాక్‌కు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. మిగతా 2లో..

## కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిపై వేటు



ఢిల్లీ (ప్రజా మంటలు): మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయన వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను తాజాగా విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజిలెన్స్ వెల్లడించింది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, కేజ్రీవాల్‌కు పీఏస్‌గా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం దర్యాప్తులో తేలింది. దీంతో ఆయన్ను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.”ఈ నియామకంలో అవకతవకలు జరిగాయి. పాలనావ్యవహారాల పరంగా ఇది ఇబ్బందికర పరిణామం. ఎలాంటి ముందస్తు వెరిఫికేషన్ లేకుండా, పూర్వాపరాలను సరిచూడకుండా మంత్రుల వ్యక్తిగత సిబ్బందిని నియమించడం సరికాదు. వైభవ్‌పై నమోదైన మిగతా 2లో..


## యూసీసీ, సీఏఏ, ఎన్ఆర్‌సీలను బెంగాల్‌లో అనుమతించం

- మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



పశ్చిమ బెంగాల్ (ప్రజా మంటలు): పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్ఆర్‌సి), యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ)ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని మిగతా 2లో..

## ప్రజా నాడి




## తెలంగాణలో ఈదురుగాలలతో వర్షం

- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం



హైదరాబాద్ (ప్రజా మంటలు): ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.9 డిగ్రీలుగా నమోదైంది. 69 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. మిగతా 2లో..

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం - కేసీఆర్



హైదరాబాద్ (ప్రజా మంటలు): మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే మిగతా 2లో..

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామాజికవేత్తకు సత్కారం

జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలో గల పట్టణ గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో తెలుగు రాష్ట్రాల పోటీ పరీక్షల శకంలో ప్రతీ నిరుద్యోగికి పోటీ పరీక్షల ఫ్యాకల్టీగా, పుస్తక రచయితగా, విశ్లేషకునిగా, మార్గదర్శిగా, మోటివేషనల్ స్పీకర్ గా, విద్యావేత్తగా, సామాజికవేత్తగా పరిచయమైన శ్రీ ప్రసన్న హరికృష్ణ ని ఘనంగా సన్మానించిన బిసి సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ జగిత్యాల పట్టణానికి విచ్చేసిన ప్రసన్న హరికృష్ణ గురించి మాట్లాడుతూ ఉద్యోగిగా 2008లో ఏ పి పి ఎస్ సి జూనియర్ లెక్చరర్ పరీక్షలో టాపర్స్ లో ఒకరిగా నిలిచి 2013 వరకు ఇచ్చోడ మరియు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేశారు. 2012 లో సెట్ పరీక్ష క్వాలిఫై అయ్యి 2013 లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2018 వరకు, కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022 వరకు, ఆ తర్వాత గజ్వేల్ డిగ్రీ కళాశాలలో పనిచేశారు. జూనియర్ లెక్చరర్ గా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంత విద్యార్థులు "మెడికల్ సీట్లు" ఏ విధంగా తెచ్చుకోవాలి అనే అంశంపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫేసర్?గా డిగ్రీ విద్యార్థులను ప్రథమ సంవత్సరం నుండే వారి లక్ష్యం వైపుకు మార్గదర్శకత్వం చేసిన ఫలితంగా ఈరోజు చాలామంది విద్యార్థులు ప్రఖ్యాత యూనివర్సిటీలలో పి జి లు చేశారు, చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. 2006 లో ఉస్మానియా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత పోటీ పరీక్షల టీచింగ్?ను మొదలుపెట్టి బోధనలో ఒక నూతన ఒరవడిని తీసుకువచ్చారు. బయాలజీ బోధనతో ప్రారంభమై సైన్స్, టెక్నాలజీ, పర్యావరణ అంశాలు, సమాజ నిర్మితి–సమస్యలు, ప్రభుత్వ పథకాలు.. ఇలా ఏ సబ్జెక్టును బోధించిన బోధనలో కమిట్?మెంట్, విద్యార్థులకు న్యాయం చేయాలనే తపన కనబడుతుంది. అందువల్లనే ప్రముఖ కోచింగ్ సెంటర్స్ అయినా ఆర్ సి రెడ్డి స్టడీ సర్కిల్, విన్నర్స్ ఆన్?లైన్, షైన్ ఇన్??స్టిట్యూట్, ఇన్స్పైర్ స్టడీ సర్కిల్, డ్రీమ్స్ స్టడీ సర్కిల్, శ్రీ మేధా స్టడీ సర్కిల్, వంటి సంస్థలతోపాటు, రాష్ట్రంలోని అనేక బి సి, ఎస్ సి స్టడీ సర్కిల్స్ లో, గైడెన్స్ క్లాస్?లను చెప్పి వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దారు. రచయితగా విన్నర్స్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో జనరల్ సైన్స్ పుస్తకంతో ప్రారంభమైన యాత్ర – సైన్స్,టెక్నాలజీ, తెలంగాణ జాగ్రఫీ, పర్యావరణం, ప్రభుత్వ పథకాలు, సమాజ నిర్మితి – సమస్యలు మొదలైన పుస్తకాల రచనతో కొనసాగుతోంది. అయితే పోటీ ప్రపంచంలో ఒక నానుడి ఉంది. అది ఏమిటంటే "రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రసన్న హరికృష్ణ విన్నర్స్ పబ్లికేషన్స్ పుస్తకం చదవని నిరుద్యోగి ఉండడు" అని. పుస్తకాలే కాకుండా, అనేక పత్రికలలో లక్షలాదిమంది నిరుద్యోగుల అవసరార్థం ఈనాడు, వెలుగు, నమస్తే తెలంగాణ, లకు పోటీ పరీక్షల సమాచారాన్ని అందించడమైనది. అయితే ప్రసన్న హరికృష్ణ పైన పేర్కొన్న అనేక అంశాలలో కృషి చేసినప్పటికీ, సామాజిక కార్యక్రమాల నిర్వహణ , విద్యార్థులను మోటివేట్ చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. కేరళ వరదల నష్టం దగ్గరి నుండి ఆదిలాబాద్ గిరిజనుల విషయంలో



డబ్బులు లేక విద్యకు దూరమవుతున్న విద్యార్థుల విషయంలో, పుస్తకాల కొనుక్కోలేని స్థితిలో ఉన్న పోటీ పరీక్షల అభ్యర్థుల విషయంలో ప్రసన్న హరికృష్ణ సహాయ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. అదేవిధంగా నిస్సహాయస్థితిలో ఉన్న అభ్యర్థులకు, ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలో తెలియని అభ్యర్థులకు పర్సనల్ గైడెన్స్ అందిస్తూనే ఉన్నారు, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, మరియు బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతోత్సవం

హుజూరాబాద్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతోత్సవం గురువారం ఉదయం హుజురాబాద్ లో జ్యోతిరావు పూలే చౌరస్తా దగ్గర ఘనంగా జరిగింది. జయంతోత్సవ కమిటీ సభ్యులు దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గందే రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో నెలకొని ఉన్న సామాజిక రుగ్మతలను , అసమాన తలను రూపుమాపటం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని సమసమాజ నిర్మాణం కోసం, మహిళల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నేటి తరం వారికి ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ ఖాలీక్ హుస్సేన్ , బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్ మరియు నాయకులు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సమ్మయ్య, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, సొల్లు బాబు, ఎర్రబొజ్జు నారాయణ, ఎర్ర రాజ్ కుమార్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, వేముల పుష్పలత ,సొల్లు సునీత, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తులసి లక్ష్మి మూర్తి, భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట రాజ%శీ%, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, జమదగ్ని, రుద్రారపు రామచంద్రం, తునికి సమ్మయ్య, బొరగాల సారయ్య , ఎర్ర మొగిలి, తునికి వసంత్, సందేల వెంకన్న , మోరే సతీష్, కనకం వెంకటస్వామి ఎర్ర రాజు, మిడిదొడ్డి సంపత్ ,కండె తిరుపతి, రామ్ రాజేశ్వర్ , రామ్ సారయ్య, సిరికొండ సమ్మయ్య, బొరగాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాల కమిటీ నియామకం



ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన దళిత బహుజనుల మరియు తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కమిటీని జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం. రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు. జిల్లా ఉపాధ్యక్షులు అంబాల ఆనందం. మండల అధ్యక్షులు ఆర్యన్ రాజు దళిత నాయకులు తాళ్లపల్లి ఐలయ్య పాల్గొని కమిటీని నియమించడం జరిగినది. చైర్మన్ నార్లగిరి శ్రీనివాస్, వైస్ చైర్మన్. ఆరేపల్లి చంద్రమౌళి. పాక రమేష్. ప్రధాన కార్యదర్శి. అంబాల సుమన్, కార్యదర్శిలు. చిలుమల వినోద్, చల్లూరి వేణు, కడారి హరీష్, కోశాధికారి మారుపాక రవీందర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ, అంబాల రమేష్, కొలుగూరి రమేష్, ఈర బీమ్, దాట్ల నరేష్, పెద్ద గొల్ల రాజు యాదవ్, సలహాదారులు మేకల చేరాలు, అంబాల ఆనంద్, గొర్రె మహేందర్, అంబాల ఆర్య రాజ్, రేణిగుంట్ల సాంబయ్య, గడ్డం సంజీవ్ కుమార్, ఎర్రోళ్ల రమేష్. సాతూరు వెంకన్న.

## రంజాన్ ఉపవాస దీక్షలు క్రమశిక్షణను అలవర్చుతాయి

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన వోడితల ప్రణవ్

హుజూరాబాద్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):



ప్రపంచ దేశాలలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ , జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆ లింగనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ.... నా చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం శుభదాయకమన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీస్, అఖిలపక్ష ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

### కాంగ్రెస్ కు మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు - ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దోమల గంగారాం

జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):




పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఎమ్మార్పీస్ మరియు అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దోమల గంగారం మాట్లాడుతూ 3 ఎస్సీ రిజర్వ్డ్ ఎంపీ స్థానాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని,ముఖ్యమంత్రి మాదిగల వ్యతిరేకి అని అన్నారు. ఆత్మగౌరవం ఉన్న మాదిగలెవరు కాంగ్రెస్ కు ఓటు వెయ్యరని అన్నారు.కాంగ్రెస్ అంటే మాలల పెత్తనం, రెడ్డిల రాజ్యం అని అర్థం అన్నారు. అందుకే తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎం.పి. ఒక్క టికెట్ కుడా కేటాయించకుండా మాలలకు కాంగ్రెస్ కొమ్ము కాసిందని అన్నారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఇంకా వారం రోజుల పాటు పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లి అనిల్ ముప్పరపు రామ స్వామి అఖిలపక్షం నాయకులు సంగెం ముత్యం, ఏనుగంధుల్ మోహన్, బపురపు గంగారాం, బంగారు దీపక్, బోనగిరి, లక్ష్మణ్, కొల్లూరి సురేందర్, నక్క జీవన్, నక్క గంగాధర్, కొత్తూరి నర్సయ్య, చెందోలి హరి కిరణ్, బపురపు శేఖర్, మాట్ల భుచ్చన్న, దయ్యాల హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్

హనుమకొండ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):




హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా యువమోర్చా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో రాష్ట్ర పార్టీ ఆదేశానుషారం పార్లమెంటు ఎన్నుకుల గూర్చి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ హాజరై యువ మోర్చా కార్యకర్తలు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించే విధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎరుకల దివాకర్, తాళ్లపల్లి శ్యామ్ ఉపాధ్యక్షులు నిఖిల్ చోప్రా, గౌతమ్, దేవరాజ్ , హరీష్, వెంకట్రమణ, శ్రవణ్, అభిషేక్, నాయకులు రాన, నరేష్, హరిశంకర్, మురళి, శ్రీకాంత్, ప్రదీప్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను ముందు తరాలకు తీసుకుని వెళ్లాలి

### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్

జమ్మికుంట ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జమ్మికుంట గాంధీ చౌరస్తాలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలణకు, మహిళోద్దరణకు విశేషంగా కృషి చేశారని, సామాజిక సంస్కరణలో విశేషంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధా సదానందం, పొన్నగంటి సారంగం, కుదాడి రాజయ్య, పొన్నగంటి రామ్మూర్తి, దిడ్డి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, సదానందం, గూడెపు సారంగపాణి, ఎండి సలీం, ఎండి సజ్జు. సత్తిరెడ్డి. నరసయ్య, శ్రీనివాస్. చిన్నంటి నాగేందర్, పర్లపెల్లి నాగరాజు, మైస మహేందర్, అశోక్, పాతకాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.





## మహాత్మాజ్యోతిరావ్ పూలే 197 జయంతి

ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కుడలి వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో మహాత్మా జ్యోతి రావుపులే 197 వ జయంతి ఉత్సవాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఎల్కతుర్తీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి. మాజీ అధ్యక్షులు సుకినే సంతాజి టీపిసిసి కార్యదర్శి అశోక్ రెడ్డి సొసైటి బ్యాంక్ మాజీ చైర్మన్ గొలి రాజేశ్వర్రావు, భవన్ నిర్మాణ సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల సాంభయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట నాయకులు తాళ్ల పెల్లి సదానందం, అంబాల ఆనంద్, నార్లీగిరి శ్రీనివాస్, ఆర్యరాజ్ సుమన్, ఆరేపల్లి చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, బొల్లెపోగు రమేష్, సాహు, సిద్దు, జగన్, యాదగిరి, శనిగరపు వెంకటిష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ



జగిత్యాల రూరల్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
సేవాభారతి బాల సంస్కార కేంద్రం హస్నాబాద్ గ్రామంలో జగిత్యాలలో మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ వారు బాల సంస్కార కేంద్రంలో 50 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో డా. రాచకొండ శ్రీనివాస్–డా. నాగరత్న స్కూల్ బ్యాగ్స్ విద్యార్థులకు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఫార్మా కంపెనీ మేనేజర్, సాయి బాబా, జగిత్యాల జిల్లా గోసేవా ప్రముఖ్ బీరెల్లి సంతోష్, బత్తుల గంగాధర్, మాజీ సర్పంచ్, దూడ గంగాధర్, మాజీ సర్పంచ్, సుద్దాల మల్లేశం, బాపురపు గంగారాం, వెంకటేష్ పాల్గొన్నారు.


## ఎల్కతుర్తి మండల ముస్లిం సోదరుల సమాధుల పండుగ



ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలంలోని ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగ సందర్భంగా సమాధుల వద్దకు చేరుకొని పెద్దలను గుర్తు చేసుకుంటూ ప్రార్థనలు చేయడం జరిగినది ఇట్టి ప్రార్థనలో పాల్గొన్నవారు ఎండి యాకుపాషా మజీద్ కమిటీ అధ్యక్షుడు సిరాజ్ యాకుపాషా అత్తర్ కాసిం, రఫీ, సలీం, కాజా, అబ్దుల్ రఫీ, యూనస్, యాసిన్, ఇర్ఫాన్, సమీర్, సమీర్, రజాక్, రియాజ్, బడే సాబ్, మహమ్మద్ బషీర్, జహీర్, చోటే మియా, సలీం హుస్సేన్, మిర్షద్ అలాం, మత గురువు నైముద్దీన్ నమాజులో తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

సికింద్రాబాద్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని గురువారం బేగంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత కోలీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సమాజంలో సమానత్వానికి, పేద ప్రజల అభ్యున్నతికి పోరాడిన జ్యోతిరావు పూలే నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.



# ప్రజల మద్దతు కోల్పోకుండా చూసుకోవాలి !

రాజకీయ పార్టీ బలంగా ఉండాలంటే..ప్రజల్లో ఆదరణ ఉండాలి. ప్రజలకు నమ్మకం కలిగేలా పనులు చేస్తుండాలి. అలా ఉండటానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పోరాడాలి. అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం.. అధికారం కోల్పోతే నిరంతరం ప్రజల వద్ద ఉండడం అవసరం. అధికారంలో ఉన్నప్పుడు అంతా మంచే చేశామని చెప్పుకుంటే ప్రజలు నమ్మరు. అందుకు కల్లముందు పనులు కనపడాలి. మసిపూసి మారేడుకాయ చేస్తే నమ్మరని గుర్తించాలి. తెలంగాణ ఎపిల్లో బిఆర్ఎస్, వైకాపాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు పార్టీలు ప్రజసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేసినా, అహంకారమనే అధికారంతో సాగడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. ఇంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారు. అందుకే తెలంగాణలో సర్వం తానే అని భ్రమించి,ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. చింతచచ్చినా పులుపు చావదన్న రీతిలో ఇప్పుడు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్‌ను తిడుతూ ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. కరువుకు కారణం కాంగ్రెస్ అంటూ అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని కూడా గమనించడం లేదు. ఇదంతా గమనిస్తే ప్రజలు పర్మినెంట్ గా ఒక రాజకీయ పార్టీని అంటపెట్టుకుని ఉండడం లేదు. కులం అండగా ఉందని అనుకున్నా ఉండడం లేదు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయా లేదా అని చూస్తున్నారు. ఓటు బ్యాంక్ అని చెప్పు కోవవడానికి ప్రజలు ఎవరు కూడా సిద్దంగా లేరు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. అంతగా పార్టీ బలంగా ఉంటుంది. ఈ విషయంలో కొన్ని పార్టీలు అలా బలంగా ఉన్నాయి. ఓటు బ్యాంక్ బలంగా ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కడతారు. వారు ప్రభావితం చేయగలుగుతారు. ఈ ఓటు బ్యాంక్‌ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో అభివృద్ధి చేసుకుంటూ ఉంటాయి. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంశాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే కావడం గమనించవచ్చు. అలాగే ప్రతి పార్టీ మైనార్టీ ఓట్లు గంపగుత్తగా సంపాదించాలని అన్ని పార్టీలు ఆశిస్తుంటాయి. అందుకే వారి ఓట్ల కోసం నానా తంటాలు పడుతుంటారు. ప్రస్తుతం దేశంలో రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాలు, వర్గాలు, సెంటిమెంట్లతోనే అని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరుశాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు సెంటిమెంట్‌ను బలంగా నమ్మారు. కులబలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని.. తెలిసినా అధికారం దక్కగానే వారినే తన చుట్టూ చేర్చుకున్నారు. ప్రాంతీ భావనలతో పాటు సెంటిమెంట్ బలం కారణంగా ఏకపక్ష విజయాలు సాధిస్తూ వచ్చారు. ఇలా రెండుసార్లు గెలిచాక ప్రజలంతా ఓటు బ్యాంక్ అయ్యారని అనుకున్నారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే పనిచేసింది. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు.. కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. అయితే అదొక్కటే ఎప్పుడూ పనిచేయడదని గుర్తించలేక పోయారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే అయ్యింది. అయితే దానిని దెబ్బతీస్తూ పోవడం వల్లనే ఆయనకు ఓటమి తప్పలేదు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను గుర్తించినా, అందుకు కారణం అయిన ఉద్యమ నేతలను పక్కన పెట్టారు. వారిని అవమానించారు. ఇందుకు గద్దర్‌కు జరిగిన అవమానమే ఉదాహరణగా చెప్పుకోవాలి. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమయ్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. సెంటిమెంట్‌తో ఆడుకుంటున్నారని ప్రజలు కూడా గమనించారు. ఆయా కులాల వారిని ఆదరించడంలో వారికి పెద్దపీట వేయడంలో విఫలం అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం అన్నివర్గాల మద్దతే కారణం. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలంగా మల్చుకుంది. కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు. అయితే దెబ్బతిన్న వర్గాలు అంతత్వరగా నమ్మి మళ్లీ కెసిఆర్ దగ్గరకు రావు. వారిలో నమ్మకం కల్పిస్తేనే ఇది సాధ్యం అవుతుంది. తమకోసం పార్టీ ఏమైనా చేస్తుందన్న భరోసా ఉంటే ప్రజలు వెన్నంటి ఉంటారు.



## క్రోధి వరమహాలక్ష్మి

పల్లవి :
వచ్చింది వచ్చింది వసంతలక్ష్మీ
తరలి వచ్చింది వరమహాలక్ష్మీ

చరణం :1
సూర్యుణ్ణి తిలకంగా నుదుటనే దిద్దింది
చంద్రుణ్ణి శిగలోన సిరిమల్లెగ తురిమింది
పచ్చని పైరుని పైటగ నడుమున చుట్టింది
ముద్ద మందారాన్నే పారాణిగ అద్దింది

చరణం :2
మామిడి తోరణాన్ని తెలుగింట కట్టింది
ముద్ద బంతి మాలనే మెడలోన వేసింది
పొద్దు పొడుపు కాంతులే హారతిగా పట్టింది
కోకిలమ్మ కమ్మగా స్వాగతమే పలికింది

చరణం :3
ఆరు రుచుల సమభావనే జీవిత మన్నది
ఆరు ఋతువుల కాలమే సంవత్సర మన్నది
సుఖ దుఃఖ సమ్మిళితమే జీవన మన్నది
చీకటి వెలుగులే కడు రమణీయ మన్నది
చరణం :4
పంచాంగ శ్రవణాలు భవితకే అన్నది
మంగళ వాయిద్యాలు విను విందన్నది
కవుల గానాలు కర్ణపేయమే నన్నది
శుభమంటు దీవించ క్రోధిలక్ష్మి వచ్చింది

గుండాల నరేంద్రబాబు
తిరుపతి, 9493235992.

# కాళేశ్వరానికి తాత్కాలికమరమ్మత్తులు

## వర్షాకాలానికి అనుగుణంగా చర్యలు

కరీంనగర్, ఏప్రిల్ 11 ప్రజా మంటలు

వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. వచ్చే వర్షాకాలంలో ఉపయోగించు కునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపడతారు. తరవాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ కాంట్రాక్ట్ సంస్థలకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడంపై ఈఎన్సీ ప్రాజెక్టుల ఇంజనీర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకు జరిగిన అంశాలను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, పనులకు డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించినట్టు తెలిసింది. మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి సుమారు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే చేయడం వేరని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లుగా బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. దీనిపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. 'బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలు వచ్చాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్టు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయాలని, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్టు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగ కుండా ఏం చేయాలన్న దానిపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్టు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

# దర్యాప్తు పారదర్శకంగా కొనసాగుతోంది

## ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పందించిన హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ ప్రజా మంటలు



ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు పారదర్శకంగా కొనసాగుతోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.పాతబస్తీ ఈద్గా వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ తొలిసారి ఈ కేసుపై మాట్లాడారు. కేసు విచారణ వేగంగా జరుగుతోందని.. దర్యాప్తు క్రమపద్ధతిలో సాగుతోందన్నారు. రాజకీయ నేతలకు నోటీసులు ఇవ్వనున్నారా అనే ప్రశ్నకు సీపీ స్పందిస్తూ.. సమయం వచ్చినపుడు అన్ని వివరాలు చెబుతామన్నారు.

# ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రదాత మోక్షగుండం

## ఏప్రిల్ 12 విశ్వేశ్వరయ్య వర్ధంతి



రామకిష్టయ్య సంగనభట్ల...
9440595494

నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో... వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా... ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ౦ ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేశారు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించాడు.

విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెనహళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్కబల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది. 1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగుళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది.

దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు. ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. 1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడం లోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది.

ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి. 1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్గా నియమితుడయ్యాడు. 1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య... 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశ మంతా ఎన్నో విద్యా సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది. భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు.

తాను నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి జాతి గర్వించే ఎన్నో సాంకేతిక కట్టడాలు అందించిన సర్ విశ్వేశ్వరయ్య ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాత. ఆ స్ఫూర్తి తోనే శాస్త్ర సాంకేతిక, నిర్మాణ, రవాణా రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోంది. ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవు తున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువు తున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహో రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించవడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నట్ బ్రౌజర్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## వ్యాపారుల రహస్యం



అవంతీని పాలించే గుణశేఖరుడు తన మంత్రితో కలసి మారు వేషాలలో ప్రజలు ఎలా జీవిస్తున్నారో తెలుసుకోవడాని బయలు దేరివెళ్ళి ,ఎండవేడికి నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న రచ్చబండ వేపచెట్టు వద్ద విశ్రాంతికి ఆగారు.

అప్పటికే అక్కడ చాలా మంది సేదతీరుతున్నారు.

అక్కడ ఉన్న వ్యాపారి వద్దకు మరో వ్యాపారి వచ్చాడు.

తనవద్ద ఉన్న వస్తువును చూపుతూ మెదటివ్యాపారి " ఇది మంచం కోళ్ళు "అన్నాడు.

కొనుగోలు చేసే రెండో వ్యాపారి " అయ్య ఇది ముక్కాలి పీట అయితే నేను సిద్ధం "అన్నాడు. మొదటి వ్యాపారి మరో వస్తువును చూపుతూ "ఇది చంద్రుని కళలు " అన్నాడు. రెండో వ్యాపారి " ఇది ద్వాదశ పీఠాలు అయితే నేసిద్ధం " అన్నాడు. మరో వస్తువును చూపిస్తూ మొదటి వ్యాపారి " ఇది కురుక్షేత్రంలో కౌరవసేన " అన్నాడు. " లేదండి పాండవుల సేన అయితే నేను సిద్ధం "అన్నాడు. మరో వస్తువును చూపిస్తూ " ఇది ఏడాది" అన్నాడు." లేదండి దశరథుడు "అన్నాడు రొండో వ్యాపారి.

" చివరిగా ఆది పాండవులు " అన్నాడు మొదటి వ్యాపారి. " లేదండి, శ్రీరామడు ఆయన సోదరులు " అన్నాడు రెండో వ్యాపారి. ఇంతలో ఎండతీవ్రత తగ్గడంతో వ్యాపారం ముగిసిన ఆఇరువురు వ్యాపారులు వెళ్ళిపోయారు.

వ్యాపారుల మాటలు శ్రద్ధగా విన్న రాజు "మంత్రివర్యా మెదట వ్యాపారి వస్తువు చూపుతూ మంచంకోళ్ళు అన్నాడు అంటే నాలుగు వరహాల వెల చెప్పాడు. కొనుగోలు దారుడు అయిన రొండో వ్యాపారి ముక్కాలి పీట అన్నాడు. అంటే మూడు వరహాలు అన్నమాట.

మరో వస్తువు చూపుతూ చంద్రకళలు అన్నాడు అంటే చంద్రునికి పదహారు కళలు అంటే పదహారు వరహాలు అన్నమాట. రెండో వ్యాపారి ద్వాదశ పీఠాలు అన్నాడు అంటే పన్నెండు వరహాలు అన్నమాట.

మరోవస్తువు అమ్మచూపుతూ కౌరవ సేన పదకొండు అక్షౌహిణీలు అన్నాడు.అంటే పదకొండు వరహాలు అన్నమాట.దానికి రెండోవ్యాపారి పాండవసైన్యం అన్నాడు.అంటే పాండవ సైన్యం ఏడు అక్షహిణీలు. అంటే ఏడు వరహాలన్నమాట.

మరో వస్తువును చూపిస్తూ ఇది ఏడాది అన్నాడు.అంటే పన్నెండు నెలలు అంటే పనెండు వరహాలన్నమాట. దానికి రెండో వ్యాపారి దశరథుడు అన్నాడు.అంటే పది వరహాలు అన్నమాట " " చివరిగా పాండవులు అంటే అయిదు వరహాలు అంటే ,శ్రీరాముడు ఆయన సోదరులు అంటే నలుగురు నాలుగు వరహాలన్నమాట " అన్నాడు .

" ప్రభు ఇరువురు వ్యాపారులు తెలివిగా ఇక్కడ ఉన్న వారికి తెలియకుండా తమ వ్యాపారం చేసారు "అన్నాడుమంత్రి.

డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.చెన్నయ్ .



# పవిత్ర రంజాన్ వేడుకలు

## ఈద్గా అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

వేలేర్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
వేలేరు మండల కేంద్రంలో హజ్రత్ షేక్ ఫరీద్ షక్కర్ గంజ్ బాబా దర్గా వద్ద ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ మాస పండుగను వేలేరు మండలంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ప్రత్యేకప్రార్థనలు నిర్వహించి అలాయి-బలాయి తీసుకొని ఈద్ ముభారక్ అంటూ శుభాకాంక్షలు తెలియపరుచుకున్నారు. ఈద్గాలో కనీసం సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న ముస్లిం సభ్యులు ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్ల కోసం రాజకీయం చేయడం తప్ప రాజకీయ పార్టీలు అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని ముస్లిం పెద్దలు కోరుతున్నారు. ఈ రంజాన్ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, సంఘ సభ్యులు, యువకులు, రాజకీయ నాయకులు, పిల్లలు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



సికింద్రాబాద్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు గురువారం బన్సీలాల్ పేట డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. బీ ఆర్ ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి నామాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బన్సీలాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ కురుమ హేమలత లక్ష్మీపతి హాజరయ్యారు. బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రజాక్, నాగభూషణం, రంజిత్, కుశాల్ బలరాం విజయపాల్, మహేష్, రాజు, దినేష్, రాము పాల్గొన్నారు.

## యువతి వివాహానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం

### చేసిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమం సంఘం



జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమం సంఘం సహాయనిధి ఫౌండేషన్ నుండి యువతి వివాహానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన ఎల్ల ప్రమీల అనే యువతికి తల్లిదండ్రులు మృతి చెందగా, ఆ యువతికి వివాహం నిశ్చయం అవ్వగా, గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ నుండి 20,000 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సముద్రాల రూప, గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ రవి వర్మ, ఉపాధ్యక్షులు బట్టు రాకేష్ జగిత్యాల జిల్లా %ఐఖీజూ% డైరెక్టర్ ఆరు ముళ్ళ శ్రీనివాస్, జగిత్యాల్ డీజిల్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఆరు మూల శ్రీను వాస్ గల్ఫ్ గంగపుత్ర సంఘం జగిత్యాల్ అధ్యక్షులు కొండూరి శ్రీనివాస్ పెంబట్ల కోనాపూర్ మత్స్య పారిశ్రాకార సంఘం అధ్యక్షులు బద్దెల గంగరాజు గల్ఫ్ గంగపుత్ర సంఘం బింగి నరసయ్య సంఘ జగిత్యాల్ గంగపుత్ర సంఘం పెద్దమనిషి కట్లకుంట శంకర్, చిట్యాల నారాయణ, బింగి సురేష్, బట్టు రమేష్, బట్టు భరత్, కొండూరి నరేష్, కొండూరి నర్సయ్య, జెల్ల వెంకటేష్, జెల్ల లక్ష్మీరాజ్యం, ధ్యావల రవి, చిట్టాపురం భూమయ్య, గజ నరసయ్య, నరసయ్య, ఆర్మూర్ నరసయ్య, తోకల పెద్ద నరసయ్య, చిట్టాపురం గంగాధర్, ఎకిలిపురం భూమేష్, ఎకిలిపురం శ్రీను, ఆరుమూరి గంగాధర్, ధ్యావల దినేష్, ఎల్ల మల్లేష్ పాల్గొన్నారు.



పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీసోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నిజామాబాద్ ఎం.పి. అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు





## చిల్వాకోడూరులో హెూరాహెూరీగా సాగిన ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
చిల్వాకోడూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించారు. పోటీలను తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల హాజరయ్యారు. జగదేవ్ పేటకు చెందిన బచ్చల శివకృష్ణ కు (అజయ్) ప్రథమ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, పావు తులం బంగారం అందజేశారు. తిరుమలాపూర్ కు చెందిన షేక్ భాషా మియా ద్వితీయ, గుల్లకోటకు చెందిన మెట్పల్లి అజయ్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలవగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ కొమురయ్య, ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు, యువకులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు మానుకోవాలి

### టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీపై పనిగట్టుకుని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదనీ , కేసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ నేతలే చెడ్డిగ్యాంగ్ లాగా పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణలో మాజీ మంత్రి హరీష్ రావు అవినీతి బాగోతం త్వరలో బయటపడనుందనీ, బిజెపితో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్న హరీష్ రావు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ కు వెన్నుపోటు పోడవడం ఖాయమన్నారు. అధికారం చేపట్టిన నాలుగు నెలల్లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను చేపట్టి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. ఏక్ నాథ్ షిండేను సృష్టించిందే బిజెపి పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలో ఏక్ నాథ్ షిండే లాంటి వారెవరూ లేరనీ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారనీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించిన బిజెపి పార్టీ మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. సిఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై పనికి రాని చిట్ చాట్ లు బంద్ చేసి నోరు అదుపులో పెట్టుకోవాలని బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి హెచ్చరించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు



మహాదేవపూర్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీసీ సంఘాల మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ ఆవరణలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి 198 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ బి. రాణి బాయి, బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, శీలం లక్ష్మీనారాయణ శ్రీనివాస్ రెడ్డి పంతకాని శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు పలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూరారం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

మహాదేవపూర్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి తూడి చెర్ల దుర్గయ్య మాదిగ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తూడి చర్ల దుర్గయ్య మాదిగ మాట్లాడుతూ.... యువత పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి అని కులాల నిర్మూలన వ్యతిరేకి జ్యోతి రావు పూలేఅని ఈ దేశంలో అందరికీ విద్యా అవసరం అన్న ఏకైక నాయకులు పూలే అక్షరం ఒక్కరిది కాదు అందరిది అన్న మహనీయులు జ్యోతి రావు పూలే అని ఆయన ఆశయలను యువత ఆదర్శంగా తీసుకొని విద్యారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జిల్లేల నాగరాజు మాదిగ, తూడిచెర్ల రమేష్, తూడిచెర్ల సుమన్, మందపల్లి వెంకటస్వామి, మహిళలు పాల్గొన్నారు.





## 2వ రోజు కొనసాగుతున్న రామాయణ సప్తాహం

జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
పట్టణములోని బ్రాహ్మణ వీధి హరి హరాలయం లో గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ధర్మ ప్రచారం మన గుడి కార్యక్రమములో భాగంగా రెండవ రోజు బాల కాండములో భాగముగా వాల్మీకి చరిత్ర , పుత్ర కామేష్ఠి యాగం గూర్చి పురాణ ప్రవచకులు బ్రహ్మ శ్రీ పాలెపు చంద్ర శేఖర్ శర్మ ప్రవచించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని పురాణం ఆలకించి కర్ణానంద భరితులయినారు. అనంతరం మంగళ హారతి, మంత్ర పుష్పము, నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.

## బార్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ఫ్లోర్ కు "జ్యోతి రావు పూలే హాల్" గా నామకరణం








హనుమకొండ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ సహా న్యాయవాదులతో కలిసి, మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా బార్ కార్యవర్గ కార్యాలయంలోని సెకండ్ ఫ్లోర్ కు జ్యోతిరావు పూలే హాల్ గా నామకరణం చేసి చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలుతో నివాళి అర్పించారు. అనంతం సమావేశంలో సీనియర్ న్యాయవాదులు మాట్లడుతూ దేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాద్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావుకు దక్కింది అన్నారు. పూలే యొక్క గొప్పతనాన్ని ఆయన జీవిత చరిత్రను తెలిపి వారిని అందరు ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయానికి తోడ్పాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, బైరాపాక జయాకర్, హనుమకొండ బార్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు. వారి తో పాటు సహాయక కార్యదర్శులు గోపిక రాణి, స్వప్న, గన్ను హరి హర కుమార్, సీనియర్ న్యాయవాదులు రాజేంద్ర ప్రసాద్, విద్య సాగర్ రెడ్డి, ఆనంద్ మోహన్, నాగరాజు, సంజీవ రెడ్డి, శ్రీనివాస్, సుభాష్, సుధాకర్, చంద్ర ప్రకాష్ రావు, శ్రీనివాస్ గౌడ్, అనిల్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



గొల్లపల్లి ఏప్రిల్ 11 (ప్రజామంటలు): గొల్లపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భోజనపు శ్రీనివాస్ కు ప్రమాదవశాత్తు చేతికి గాయం అయినందున గురు వారం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మనో ధైర్యాన్ని అందించినారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గోస్కుల జలంధర్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ఎంపిటిసి సభ్యులు గోస్కుల రాజన్న, మండల అధ్యక్షులు బొల్లం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి, బలభక్తుల కిషన్, పొన్నగంటి రత్నం, కోమల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం



మహాదేవపూర్ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా మండలంలోని ట్రాక్టర్లకు డీసీఎం వ్యానులకు అలర్ట్ ఇండికేషన్ రేడియం స్టిక్కర్లు వేసుకోవాలని డీసీఎం ట్రాక్టర్ యజమానులకు పలు సూచనలు చేశారు. రేడియం స్టిక్కర్లు నెంబర్ ప్లేట్స్ లేని యెడల ట్రాక్టర్ వ్యాన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కానిస్టేబుల్స్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## సామాజిక తొలి విప్లవ క్రాంతి రేఖ జ్యోతి రావ్ పూలే

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

### కేయూ జాక్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంద వీరస్వామి

హనుమకొండ ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
అణగారిన వర్గాలకు విద్యను అందించిన గొప్ప సాంఘిక సంఘ సంస్కర్త, మానవతా వాధి మహాత్మా జ్యోతి రావ్ పూలేనని దళిత బహుజన ఫ్రంట్ (డి.బి.ఎఫ్.) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, కేయూ జాక్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంద వీరస్వామి కొనియాడారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ లోని ఎస్డిఎల్ సిఇ లో జ్యోతి రావ్ పూలే జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహారాష్ట్ర లో నిమ్నవర్గాల హక్కులకై తను నిరంతరం పోరాడిన మహానుభావుడని,తను రచించిన గులాంగిరి పుస్తకం ద్వారా సామాజిక చైతన్యం కలిగించిన విప్లవమూర్తి పూలేనని, బ్రాహ్మణీయ, బనియా వ్యవస్థకు వ్యతిరేకంగా, ఫిస్వాల అధిపత్యానికి,వారి అగాడాలను హెచ్చరిస్తూ ఉద్యమాన్ని నడిపించిన సంఘ సంస్కర్త పూలేనని అన్నారు. నేటి యువత పూలే దంపతుల ఆశయాలను మందుకు తీసుకెళ్ళి వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ కేయూ ఇంచార్జి మట్టేడ కుమార్, న్యాయ కళాశాల నాయకులు ఇండ్ల ప్రభాకర్, తాళ్ళపల్లి నరేష్, టిఆర్ఎస్వి కేయూ అధ్యక్షుడు జట్టి రాజేందర్, అరూరి కుమార్, జర్నలిజం అసిస్టెంట్ ప్రొఫెసర్ వంగాల సుధాకర్, హెచ్ ఎచ్ పియస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## టీ బీసీ జేఏసీ, సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



జగిత్యాల ఏప్రిల్ 11 ( ప్రజామంటలు):
టీ బీసీ జేఏసీ, తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు సందర్భంగా టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీ బీసీ జేఏసి,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... పదేళ్ళ నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ లకు అట్రాసిటీ చట్టం వర్తింప జేయాలని ,బీసీ లకు కేంద్రం లో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో కుల గణన కోసం 150 కోట్లు కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయడం ,కుల గణన అనంతరం బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామనమని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూలే స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, కోశాధికారి వి. ప్రకాష్ రావు, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జర్నలిస్టు దూడం శ్రీశైలం, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, వివిధ సంఘాల ప్రతినిధులు పి. ఆశోక్ రావు, సత్యనారాయణ, యాకూబ్ హుస్సేన్, కిషన్ రావు, సూర్యనారాయణ, విట్టల్, గంగాధర్, బక్కశెట్టి లక్ష్మి, విజయ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల జిఎస్ గార్డెన్ లో కార్యకర్తల సమావేశం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్స్ లో ఉదయం 11:00 గంటలకు కలదు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దలు ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున కార్యకర్తలు, నాయకులు, రైతులు, జువ్వాడి అభిమానులు అందరు పెద్ద ఎత్తున హాజరై ఇటి సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల అధ్యక్షుడుగూడ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

### కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం లోని దామెర గ్రామంలో ఇటివల ఆనరోగ్య కారణంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టి సీనియర్ నయకులు కాదరి రమేష్ మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం దామెర కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు ఠాకూరి రాంసింగ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50కేజీ ల బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఠకురి రాంసింగ్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టాలలో చేయూతనిచ్చే పార్టీగా ఎప్పుడు కార్యకర్తలను వెన్న అంటూ ఉంటుంది అని తమా వంతుగా సహాయ సహకారాలు ఆందిస్తు , ప్రతి కార్య కర్తకు ఎల్లవేళలా అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కడారి సుధీర్,సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ కాదరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి పిల్లల నరేందర్, కోశాధికారి మద్దె లక్ష్మణ్ యూత్ అధ్యక్షులు బక్రీద్ కుక్కల రాజు యూత్ ఉపాధ్యక్షులు గొర్రె మహేందర్, అల్లెపు ప్రశాంత్ ఓసి సెల్ అధ్యక్షులు చల్ల అనిల్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షులు మాచర్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె కుమార్, సోలంకి శ్రావణ్, కాంగ్రెస్ కార్యకర్తలు కడారి కిరణ్, కొండమల్ల కిట్టు, చిట్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గొల్లపల్లి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
గొల్లపల్లిలోని శ్రీరామ విద్యా మందిర్ పాఠశాలలో 1999-2000 లో ఎస్ ఎస్ సి పూర్తి చేసిన విద్యార్థులు గురువారం గెట్ టుగెదర్ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల క్రితం జరిగిన పాఠశాల రోజులు, మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తోటి మిత్రుడు రామ్మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి పది వేల రూపాయల (10,000) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉపాధ్యాయుల కృష్ణారావు, తాడూరి శ్రీనివాస్, చిప్ప ప్రభాకర్, నల్లసతీష్ రెడ్డి, నాగుల చందు, శివ శ్రీనివాస్, వీరవత్తిని శ్రీనివాస్, రవి, పూర్వ విద్యార్థులు అనిల్, చందు, నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తో ఆత్మ విశ్వాసం ఆత్మ స్థైర్యం పెంపొందుతాయి

### ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



మల్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా మల్యాల ఎక్స్ రోడ్ లోని ఆల్ఫోర్స్ (ఎన్.ఎస్.వి ) స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం ఈ విద్యా సంవత్సరం కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ మరియు సర్టిఫికెట్స్ ల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ విద్య అని అన్ని యుద్ధ విద్యలకు కరాటే మాతృ కళ అని అన్నారు. అలాగే కరాటే నేర్చుకొని అందులో సాధించే ఎస్జి ఎఫ్ఐ సర్టిఫికెట్స్ ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్య మరియు ఉన్నతమైన ఉద్యోగాలు స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాలో సాధించడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు కరాటే లోని మెలకువలు వాటిని సాధించే ప్రక్రియలలో క్రమశిక్షణ అలాగే సమాజంలో జరిగే విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. మల్యాల ఆల్ఫోర్స్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనటమే కాకుండా పథకాలు సాధించటం అభినందనీయం అని అన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ హాజరై పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు ప్రతిభా పాటవాలను పరీక్షించి అందులో ఉత్తమ ప్రతిభాపాటవాలు అత్యంత నైపుణ్యం కనబర్చిన పిల్లలకి బెల్టులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ చుట్టూ ఉన్న ముల్ల పొదలు తొలగించాలి

### హ్యూమన్ రైట్స్ జిల్లా మెంబర్ కొత్తూరి నరేష్ డిమాండ్

ఇల్లందకుంట ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
అపర భద్రాద్రి గా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సితా రామచంద్ర స్వామి ఆలయం దగ్గర లో ఉన్న మినీ రిజర్వాయర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ముల్ల పొదలు తొలగించాలని. వారం రోజుల్లో శ్రీ రామ నవమి బ్రమ్మోత్సావాలు జరగనున్నాయి కాబట్టి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. పర్యాటక ప్రదేశంగా గుర్తించబడ్డ మీనీ రిజర్వాయర్ ను సుందరీకరంగా తీర్చి దిద్దాలని బ్రమ్మోత్సావాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కొత్తూరి నరేష్ డిమాండ్ చేశారు.









## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### గీకురు రవీందర్, జడ్పీ ఫ్లోర్ లీడర్

చిగురుమామిడి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
రంజాన్ పండుగను పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలోని ఆలంగిరి మజీద్ లో జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గీకురు రవీందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత పాల్గొన్నారు. గీకురు రవీందర్ అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అన్నారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో అల్లాహ్ ప్రజలందరి కష్టాలు తొలగించి శాంతి, సంపద, ఆనందం ఆరోగ్యం శ్రేయస్సు ఇవ్వాలని కోరుకున్నారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్ష క్రమశిక్షణతో చేసిన ప్రార్థనలు సమత మమతను పెంచుతాయన్నారు. రంజాన్ పండుగ మనుషుల్లో మానవీయ విలువలను,పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుందన్నారు. సమాజంలో సమానత్వం, సోదరభావాన్ని తెలియజేస్తుందన్నారు. రంజాన్ పండుగ ముఖ్యంగా దాన గుణాన్ని నేర్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మతగురువు హమీద్, మహమ్మద్ సర్వర్ పాషా, మహమ్మద్ మసియొద్దీన్, ఖాజా ఇంకేషపుద్దీన్, మహమ్మద్ అజ్మత్ పాషా, మహమ్మద్ జమాలుద్దీన్, మహమ్మద్ అలీ మొహిద్దీన్, సయ్యద్ అంకూస్, మహమ్మద్ అంకూస్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ ఇర్షాద్, మహమ్మద్ షోయబ్, తాజొద్దీన్, తాజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు డా. భోగ శ్రావణి



జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....సంఘ సంస్కర్త సమకాలిన సామాజిక రుగ్మతలు కులవివక్ష పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి బాలికల విద్య స్త్రీ హక్కులు వితంతు పునర్వివాహానికి కృషిచేసిన బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం సాధికారతకు పరితపించిన సాంఘిక విప్లవకారుడు మహాత్మ శ్రీ జ్యోతిరావు గోవిందరావు పూలే ,వారి భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు.వారు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే ఈ సందర్భంగా వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, కడార్ల శ్రీనివాస్,సామల సతీష్, బన్న సంజీవ్, సింగని సతీష్, మల్లారెడ్డి, పటేల్ రామన్న, తోకల శంకర్, శ్రీ గద్దె సుమన్, అందే శంకర్ రామకృష్ణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు డాక్టర్ శైలేందర్, ముస్కు ఎల్లారెడ్డి, కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లత జగన్మోహన్, శ్రీపాల్, రాయికల్ మండలం లోని పలు గ్రామాల నుండి వివిధ హోదాలో ఉన్న నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.





పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రములోని ఈద్గా వద్దకు వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... సర్వ మానవ సౌభ్రాతృత్వము, కరుణ, సమానత్వము, రంజాన్ పండుగకు విశిష్టత అని అన్నారు.

## అణగారిన వర్గాలు ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

### జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జిల్లా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కులం పేరుతో తరతరాలుగా,అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలనే ఆలోచన కవితక్క రావడం గొప్ప విషయం. కవితక్క అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకై చేసిన పోరటంపై ఇప్పటి పాలకులు స్పందించకపోవడం చాల బాధాకరం అని అన్నారు...ప్రభుత్వం స్పందించి బీసీల్లోని 112 కులాల హక్కుల కొరకు అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు చేసేంత వరకు కవితక్క చేస్తున్న ఉద్యమంలో బీసీలమంతా ఏకమై వారి వెంటే నడుస్తామన్నారు. నాడు కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ సాధించుకున్నం.ఉద్యమనాయకురాలు కవితక్క సారథ్యంలో అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకు బీసీల హక్కుల సాధన కై పోరాటం చేస్తున్న కవితక్క కి మద్దతుగా ఐకమత్యంగా పోరాటం చేసి బీసీ హక్కులను సాధిస్తాం అన్నారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద, అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణనందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రఘువరణ్ మరియు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో సాయి సప్తాహం



జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో శ్రీ రామ నవమి పురస్కరించుకుని, గత 18 సంవత్సరాలుగా "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి" సప్తాహం జరుగు తుంది.అందులో భాగంగా ఈ రోజు ఆఖండ సాయి నామ సప్తాహం ప్రారంభమైంది. ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక వేధ పండితులు శ్రీ నంబి వేణు గోపాల ఆచార్య కౌశిక మంగళా శాసనము లతొ, ప్రముఖ పౌరాణిక బ్రహ్మశ్రీ తిగుళ్ళ విషు శర్మ ప్రధాన అర్చకులు. వేనయ్య కార్య క్రమం నిర్వచించారు. అన్నదానం జరిగింది. కార్యక్రమంలో డా. సతీష్ కుమార్, కిషన్ గౌడ్, మార కైలాసం, రవిచంద్ర , కంచి కిషన్, పురుషోత్తమ రావు, రాం కిషన్ రావు, రాజలింగం, రాజన్న, సామజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తిరుపతి, మారుతి, రామకృష్ణ, జగధాలయ సత్సంగ సభ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతి



జగిత్యాల ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జిల్లా బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. ఆయన ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, బిసి యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్ మరియు ధూమాల గంగారం, భోనగిరి కిషన్, ఎనగందుల మోహన్, దయ్యాల హన్మంతు, గాలిపెల్లి గంగాప్రసాద్, సంఘపు ముత్తు, కొల్లూరు సురేందర్, మాట్ల బుచ్చయ్య మాదిగ, ఎర్ర మారుతి, కొత్తూరు నర్సయ్య, నక్క గంగారాం, ముప్పారపు రామస్వామి, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, భోనగిరి లక్ష్మణ్ తదితర ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు, మరియు బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంఘం ఆధ్వర్యంలో పులే 198వ జయంతి వేడుకలు

ఇల్లందకుంట ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
స్థానిక ఇల్లందకుంట మండల బీసీ సంక్షేమ సంఘం మొత్కూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని అణగ దొక్కిన మహాత్ముడు సమసమాజ స్థాపనకు క్రుషి చేసిన శ్రామికుడు మహాత్మా జ్యోతి రావు పులే గారి 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొత్కూరి శ్రీ నివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తోడేటి మదు, గౌకోటి రాజు, ప్రదాన కార్యదర్శి గడ్డి గోవర్ధన్, గుండారపు సాయి, ముఖ్య అతిథిదులు అన్నం ప్రవీణ్, వంగ రామక్రిష్ణ, పెద్ది కుమార్, బోమ్మ శ్రీనివాస్, మొటపోతుల రాము, కల్లెం తిరుపతి రెడ్డి, జక్కు కుమారస్వామి, రావుల వేంకటేశ్ ,ఏబుషి అజయ్, మొటపోతుల దేవేందర్, నక్క రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకి

### 3 ఎస్సీ రిజర్వడ్ ఎంపీ స్థానాలలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వని రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ కు మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

### పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం

### "ఆత్మగౌరవం ఉన్న మాదిగలెవరు కాంగ్రెస్ కు ఓటు వెయ్యరు"



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
జగిత్యాల పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీస్ అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరసన చేపట్టి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ అంటే మాలల పెత్తనం, రెడ్డిల రాజ్యం అని అర్థం అన్నారు. అందుకే తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క టికెట్ కుడా కేటాయించకుండా మాలలకు కాంగ్రెస్ కొమ్ము కాసిందని అన్నారు. మాదిగలను ఓట్లు వేసే యంత్రాలుగానే కాంగ్రెస్ భావిస్తోందని అన్నారు. మాలలకు నెత్తి మీదకు ఎక్కించుకోవడం, మాదిగలను పాదాల కింద అణచి పెట్టడం అనాదిగా కాంగ్రెస్ అధికారికంగా అమలు చేస్తున్న ఆచారం అని అన్నారు. ఇంతటి అవమానం చేసిన కాంగ్రెస్ పార్టీ పట్ల మాదిగ జాతి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. తన కుటుంబం సంక్షేమం కోసం ఎంత నిబద్ధతతో పని చేస్తానో మాదిగల కోసం కుడా అంతే నిబద్ధతతో పని చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకంగా వ్యహరిస్తు ఘోరమైన ద్రోహం చేశాడని అన్నారు. రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకుని విధానాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. ఎంపీ స్థానాలలో కనీసం ప్రాతినిధ్యం ఇవ్వలేదని మాదిగలంతా ఆవేదన చెందుతుంటే మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ కూడా మాలలకు ( శ్రీ గణేష్) కేటాయించడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రాతినిధ్యం ఇవ్వడం అనేది మాదిగల ఆత్మగౌరవ సమస్య అని, మాదిగల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులూ మాదిగల ఓట్లు అడగడానికి రావద్దని అన్నారు. ఆత్మగౌరవంతో బతికే ఏ మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయద్దని అన్నారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఇంకా వారం రోజుల పాటు పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారం జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లి అనిల్, ముప్పరపు రామ స్వామి, అఖిలపక్షం నాయకులు సంగెం ముత్యం, ఏనుగంధుల్ మోహన్, బపురపు గంగారాం, బంగారు దీపక్, బోణగిరి, లక్ష్మణ్,కొల్లూరి సురేందర్, నక్క జీవన్, నక్క గంగాధర్, కొత్తురి నర్సయ్య, చెందోళి హరి కిరణ్, బపురపు శేఖర్, మాట్ల భుచ్చన్న, దయ్యాల హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా రంజాన్ వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, గాదె రఘునాథ్ రెడ్డి



చిగురుమామిడి ఏప్రిల్ 11 (ప్రజామంటలు):
ముస్లింల అత్యంత పవిత్ర పర్వదినం రంజాన్ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు
చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామము లో గురువారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న, పెద్ద నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘు నాథ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ప్రజలను చల్లంగా చూడాలని అల్లాను వేడుకున్నామన్నారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులను గ్రామస్తులు ఆలింగనం చేసుకుని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువుతో పాటు మండల కోఆప్షన్ మక్బుల్ పాషా,అశ్వక్ , అబ్రారు, ఉస్మాన్, షబ్బీర్, ఇక్బాల్, షంషీర్ అబ్బాస్, చాన్ పాషా, ఉమర్, అప్సర్, ఆమెన్ పాషా, జావిద్,సాధిక్, ఉస్మాన్, కాశీం, చోటు, వజిత్, సాదిక్, వహీద్, షారుక్, ఆఫీస్, మీన్ను ,మరియు ముస్లిం పెద్దలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టికల్ 370ని మార్చే ధైర్యం చేయకండి



**కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం**

**మీ బుజ్జగింపు రాజకీయాలు ముగిశాయి**

**కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాలేదు**

**కాంగ్రెస్‌కి అమిత్ షా హెచ్చరిక**

మాండ్లా,ఏప్రిల్11 (ప్రజా మంటలు): కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. గురువారం మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, ఓ ప్రచార సభలో మాట్లాడుతూ.. "ఆర్టికల్ 370ని మార్చడానికి ధైర్యం చేయవద్దు" అని కాంగ్రెస్‌ని హెచ్చరించారు. జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం బీజేపీ కార్యకర్తలు, ప్రధాని మోడీ నిర్ణయమని చెప్పారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాలేదని, ఒక వేళ యాదృచ్ఛికంగా అదే జరిగితే ఆర్టికల్ 370ని మార్చడానికి ధైర్యం చేయవద్దని, కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని, మీ బుజ్జగింపు రాజకీయాలు ముగిశాయని అమిత్ షా అన్నారు.మధ్యప్రదేశ్ మాండ్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో మాట్లాడిని షా.. దేశంలో గిరిజనుల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. గత 10 ఏళ్లలో ముఖ్యంగా గిరిజనుల కోసం ప్రధాని మోడీ తీసుకువచ్చిన కేంద్ర పథకాలను హైలెట్ చేశారు. గిరిజనుల ఆధార్య దైవం బిర్సాముండా పుట్టిన రోజున 'జన్‌జాతీయ గౌరవ్ దివాస్'గా జరుపుకోవాలనేది ప్రధాని మోడీ ఆలోచన అన్నారు. మొదటి జనజాతీయ గౌరవ్ దివాస్‌ని మధ్యప్రదేశ్ (నవంబర్ 15, 2021న) జరుపుకున్నారని, గిరిజనుల కోసం పెసా చట్టాన్ని బీజేపీ అమలు చేసిందని అమిత్ షా చెప్పారు.

## యువతకు కొప్పుల ప్రస్థానం స్ఫూర్తిదాయకం

### సింగరేణి కార్మికుడి నుంచి మంత్రిగా ఎదిగారు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్11 (ప్రజా మంటలు): గొప్ప నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించే యువతకు కొప్పుల ఈశ్వర్ ప్రస్థానం కచ్చితంగా స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి, సీనియర్ నాయకులు కొప్పుల ఈశ్వర్‌పై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగరేణి కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర మంత్రి దాకా ఒక్కో మెట్టు ఎదిగిన తీరును రాజకీయాల్లో ఎదగాలనుకుంటున్న యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 80వ దశకం చివరలో సాధారణ సింగరేణి కార్మికుడిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆయన%ాా% క్రమంగా కార్మిక సంఘ నాయకుడిగా ఎదిగారన్నారు.సింగరేణి కార్మికుల సమస్యల పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని.. కార్మిక నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేశారని.. సింగరేణి కార్మికులకు ఆయన ఎనలేని మేలు చేశారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత 90వ దశకం చివరలో ప్రజా జీవితంలో చేరారని.. ప్రజలకు మరింత సేవ చేయాలన్న ఉద్దేశంతో 2001 లో టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చారని చెప్పారు. 2004 లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారని.. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చీఫ్ విప్‌గా, కేబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా పనిచేశారన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి ఆయన పోటీలో ఉన్నారని.. రాజకీయాల్లో అపారమైన అనుభవం, నిబద్ధత కలిగిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని కేటీఆర్ వెల్లడించారు.

## యూసీసీ, సీఏఏ, ఎన్ఆర్సీలను బెంగాల్‌లో అనుమతించం

### ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

పశ్చిమ బెంగాల్,ఏప్రిల్11 (ప్రజా మంటలు): పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్ఆర్సి), యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ)ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ పునరుద్ఘాటించారు. గురువారం ఈద్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు బృందాలతో ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్నాయని ఆరోపించారు. దేశం కోసం రక్తం చిందించేందుకు తృణమూల్ సిద్ధంగా ఉందని, అయితే హింసను మాత్రం సహించబోమని అన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా కోల్‌కతాలోని ఓ మసీదులో ముస్లిం వర్గాన్ని ఉద్దేశిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. యూసీసీ ఆమోదయోగ్యం కాదని, నేను అన్ని మతాల సామరస్యాన్ని కోరుకుంటున్నానని, మీ భద్రత, మీ జీవితం కోసం మేము సీఏఏ, ఎన్ఆర్సీ, యూసీసీలను అంగీకరించమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ముస్లిం నేతలకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి మద్దతు కోరుతుందని మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సమయంలో మీరు ముస్లిం నేతల్ని పిలిచి మీకేం కావాలో చెప్పండి అని అడుగుతున్నారని, వారికి ఏం వద్దని, ప్రేమ కావాలని నేను అంటున్నానని ఆమె సభలో అన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది అల్లర్లను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని, వారికి ప్రణాళికలకు బలి కావొద్దని ఆమె సూచించారు. తాము ఇండియా కూటమికి మద్దతు ఇస్తుమని, ఢిల్లీలో ఇండియా కూటమి ఉండేలా చూస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా కేంద్రం దర్యాప్తు సంస్థల్ని ఉపయోగించుకుంటోందని ఆమె బీజేపీపై విరుచుకుపడ్డారు. మరోవైపు మమతా మేనల్లుడు అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ.. బీజేపీ మతతత్వానికి పాల్పడుతోందని ఆరోపించారు.

ఆర్టీఐ కింద ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందించలేం

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టీకరణ

ఎలక్టోరల్ బాండ్ల డేటా ఈసీకి వెల్లడికి నిరాకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజా మంటలు) : ఎలక్టోరల్ బాండ్స్ డేటాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్ కు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం మరోసారి తెర పైకి వచ్చింది. ఆర్టీఐ చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్టోరల్ బాండ్ల డేటాను వెల్లడించడానికి నిరాకరించింది. ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో మరోసారి వివాదం చెలరేగింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్షన్స్ బాండ్స్ డేటా అందివ్వాలంటూ.. ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందిచడానికి నిరాకరించింది. ఈ సమాచారాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో ఈ పూర్తి డేటా ఉండగా.. దాన్ని ఆర్టీఐ కింద అందివ్వలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈసీకి సమర్పించిన డేటా డిజిటల్ కాపీ కావాలని ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా కోరారు. వ్యక్తిగత సమాచారం విశ్వసనీయమైందని.. ప్రస్తుతం ఈసీ వెబ్ సైట్లో ఉన్నా సరే ఎన్నికల బాండ్ల వివరాలను ఇవ్వలేమని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. ఆర్టీఐ చట్టంలో ఉన్న సెక్షన్ 8(1)(ఈ), సెక్షన్ 8(1)(జే) ప్రకారం.. విశ్వసనీయ, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయలేమని ఎస్‌బీఐ పేర్కొంది. ఎన్నికల బాండ్ల కొన్నవారు, రాజకీయ పార్టీల సమాచారాన్ని బహిర్గతం చేయడం ఆయా చట్టాల పరిధిలోకి వస్తుందని వివరించింది. అయితే లోకేశ్ ఈ డేటాతో పాటుగా సుప్రీంకోర్టులో తమ కేసు వాదించడానికి సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు చెల్లించిన ఫీజు వివరాలను కూడా వెల్లడించాలని ఎస్‌బీఐని కోరారు. అయితే ఆ డేటా కూడా విశ్వసనీయ హోదాలో ఉన్నాయని, సమాచారం వ్యక్తిగతం అని పేర్కొంది. ఈసీ వెబ్ సైట్లో ఉన్న డేటాను ఆర్టీఐ చట్టం కింద వెల్లడించపోవడంపై లోకేశ్ బాత్రా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

## ఈసారి ముందుగానే రుతుపవనాల రాక

### - సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయి : ఐఎండీ

న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజా మంటలు)

భారత వాతావరణ శాఖ దేశ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. రాబోయే వర్షాకాలంలో దేశవ్యాప్తంగా సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి.. లా నినా పరిస్థితులు కారణంగా రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో కర్ణాకట రాష్ట్రంలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారు. దేశంలోని మరికొన్ని నగరాల్లో కూడా నీటి ఎద్దడి నెలకొంది. ఈ తరుణంలో రాబోయే వర్షా కాలంలో వర్షాలు కురుస్తాయా..? లేదా..? అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ భారత వాతావరణ శాఖ కీలక విషయాన్ని వెల్లడించింది. జూన్-ఆగస్టు నాటికి లా నినా పరిస్థితులు ఏర్పడితే గతేడాది కంటే ముందుగానే రుతుపవనాలు వస్తాయని.. దీంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే విధంగా బలమైన రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. హిందూ మహాసముద్రంలో ద్విధ్రువ పరిస్థితులతో పాటుగా లా నినా పరిస్థితులు ఏకకాలంలో యాక్టివ్ అవ్వడంతో రుతుపవనాలు ముందుగానే వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాలు అల్పపీడనాలు పశ్చిమ, వాయువ్య భారతదేశం, ఉత్తర అరేబియా సముద్రం మీదుగా విస్తరించి ఉంటాయని తెలిపింది.దీంతో సముద్రమట్టాలు కూడా పెరుగుతాయని వెల్లడించింది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో వర్షపాతం పెరుగుతుందని.. దీంతో దేశంలో సాధారణ వర్షానికి మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.

## ఆర్టీఐ కింద ఎన్నికల బాండ్ల డేటాను అందించలేం

### - ఈసీకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజా మంటలు) ఎలక్టోరల్ బాండ్స్ డేటాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్ కు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం మరోసారి తెర పైకి వచ్చింది. ఆర్టీఐ చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్టోరల్ బాండ్ల డేటాను వెల్లడించడానికి నిరాకరించింది. ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో మరోసారి వివాదం చెలరేగింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్షన్స్ బాండ్స్ డేటా అందివ్వాలంటూ.. ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందిచడానికి నిరాకరించింది. ఈ సమాచారాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో ఈ పూర్తి డేటా ఉండగా.. దాన్ని ఆర్టీఐ కింద అందివ్వలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈసీకి సమర్పించిన డేటా డిజిటల్ కాపీ కావాలని ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా కోరారు. వ్యక్తిగత సమాచారం విశ్వసనీయమైందని.. ప్రస్తుతం ఈసీ వెబ్ సైట్లో ఉన్నా సరే ఎన్నికల బాండ్ల వివరాలను ఇవ్వలేమని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. ఆర్టీఐ చట్టంలో ఉన్న సెక్షన్ 8(1)(ఈ), సెక్షన్ 8(1)(జే) ప్రకారం.. విశ్వసనీయ, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయలేమని ఎస్‌బీఐ పేర్కొంది. ఎన్నికల బాండ్ల కొన్నవారు, రాజకీయ పార్టీల సమాచారాన్ని బహిర్గతం చేయడం ఆయా చట్టాల పరిధిలోకి వస్తుందని వివరించింది. అయితే లోకేశ్ ఈ డేటాతో పాటుగా సుప్రీంకోర్టులో తమ కేసు వాదించడానికి సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు చెల్లించిన ఫీజు వివరాలను కూడా వెల్లడించాలని ఎస్‌బీఐని కోరారు. అయితే ఆ డేటా కూడా విశ్వసనీయ హోదాలో ఉన్నాయని, సమాచారం వ్యక్తిగతం అని పేర్కొంది. ఈసీ వెబ్ సైట్లో ఉన్న డేటాను ఆర్టీఐ చట్టం కింద వెల్లడించపోవడంపై లోకేశ్ బాత్రా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో ఉన్న భర్తకు భరణం చెల్లించాల్సిందే

### - బాంబే హైకోర్టు కీలక తీర్పు

ముంబయి ఏప్రిల్11(ప్రజా మంటలు) : అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేడనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు.తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు.

## పుష్ప-2 కోసం నిర్విరామ కృషి

## సమయానికి విడుదల చేసేలా టార్గెట్

ఆగస్ట్ 15న 'పుష్ప-2' చిత్రం విడుదల పక్కా అని తేదీ ప్రకటించినప్పటికీ ఇంకా విడుదల అనుమానమే అంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్ని గాసిప్‌లు వచ్చినా సుకుమార్ మాత్రం ఆయన పనిలో ఆయన బిజీగా గడుపుతున్నారు. కారణం ఆగస్ట్ 15న సినిమాను ఎట్టి పరిస్థితుల్లో విడుదల చేయాలి. అదే ఆయన ముందున్న టార్గెట్. దాని కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. 'పుష్ప 2' ఆగస్టు 15న రాదని, ఆలస్యం అవుతుందని రకరకాల రూమర్లు వస్తున్నా అవేం పట్టించుకోకుండా ముందుకు పోతున్నారు లెక్కల మాస్టారు. పోస్టర్‌లోనూ, టీజర్‌లోనూ ఆగస్టు 15నే వస్తున్నాం అని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఇచ్చిన మాటకు, అనుకున్న టైమ్‌కి తెరపై బొమ్మ పడాలని నిద్ర లేని రాత్రులు గడుపుతున్నాడు. 'పుష్ప-2' టీమ్ ఎంత కష్టపడుతోందంటే, ఒకటి కాదు, రెండు కాదు, మూడు టీమ్ లుఈ సినిమా కోసం పని చేస్తున్నాయి. పుష్ప ఫైట్, సాంగ్, ప్యాచ్ వర్క్ ఒకేసారి చిత్రీకరణ జరుగుతున్నాయి. మూడు చోట్ల, మూడు టీమ్‌లతో ఒకే రోజు షూటింగ్ జరిగిన సందర్భాలు ఉన్నాయి. గత నెల రష్మిక యాగంటిలో చిత్రీకరణ చేస్తే, అదే రోజున రామోజీ ఫిల్మ్‌సిటీలో యాక్షన సీక్వెన్స్ జరిగాయి. ఎడిటింగ్ వర్క్ కూడా మూడు భాగాలుగా మూడు చోట్ల జరుగుతుందని తెలిసింది. మూడు చోట్లా.. సుకుమార్ అన్ని వ్యవహారాల్నీ కంట్రోల్ చేస్తున్నాడు. పగలు లేదు, రాత్రి లేదు. వర్క్ జరుగుతూనే ఉంది. సుకుమార్ కేవలం మూడు గంటలపాటే నిద్రపోతున్నారని చిత్ర బృందం చెబుతోంది. జూన్ చివరి వారంలో షూటింగ్ పూర్తి చేస్తే జులై మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవొచ్చు. ఆగస్టులో ప్రమోషన్లకు తిరిగే ఛాన్స్ ఉంది. 'పుష్ప' చిత్రానికి కూడా ఇలాగే జరిగింది. చివరి నిమిషం వరకూ పనులు జరుగుతున్నాయి. అందుకే ప్రమోషన్లకు పెద్దగా సమయం దొరకలేదు. అయితే ఈసారి అలా జరగకుండా జాగ్రత్త తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు సుక్కూ. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ, అనసుయా, సునీల్ కీలక పాత్రధారులు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## విజయ్ తాజా చిత్రం

## 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలావుంటే రంజాన్ కానుకగా విజయ్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించారు మేకర్స్. తాజాగా ఈ సినిమా విడుదల తేదీ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు విజయ్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రష్యాలో జరుపుకుంటుంది. రష్యాలో విజయపై యాక్షన్ సీన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.


## నాని సరసన

## భాగ్యశ్రీ భోర్సే

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని. గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ ? జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## కామెడీ , హారర్ థ్రిల్లర్‌గా సాగిన

## గీతాంజలి మళ్ళీ వచ్చింది




అంజలి సినీ కెరీర్‌లో దక్కిన భారీ విజయాల్లో 'గీతాంజలి' ఒకటి. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా అప్పట్లో సినీప్రియుల్ని బాగా ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సిద్ధమైంది. 'గీతాంజలి' సినిమా తీసి తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా సత్తా చాటిన శ్రీను అలియాస్ శ్రీనివాస్ (శ్రీనివాస్ రెడ్డి) ఆ తర్వాత హ్యాట్రిక్ ఫ్లాప్‌లు ఇస్తాడు. ఫలితంగా చేతిలో అవకాశాలు లేక ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టకూటి కోసం వైజాగ్‌లో ఉంటున్న తన మిత్రుడు అయాన్ (సత్య)ను హీరో చేస్తానని చెప్పి మోసం చేస్తూ ఉంటాడు. ఒకరోజు హైదరాబాద్ వచ్చిన అయాన్.. తాను మోసపోయానని అర్థమై శ్రీను పరిస్థితి చూసి ఏమీ చేయలేకపోతాడు. అప్పుడే అయాన్, శ్రీనులతో పాటు తన సహ రచయితలు ఆరుద్ర (షకలక శంకర్), ఆత్రేయ (సత్యం రాజేష్) గ్యాంగ్ ఓ ఆలోచన చేస్తారు. ఇండస్ట్రీకి దూరంగా వెళ్లిపోవాలని నిర్ణయం తీసుకుంటారు. సరిగ్గా అప్పుడే ఊటీలో ఉండే విష్ణు రిసార్ట్స్ యజమాని విష్ణు (రాహుల్ మాధవ్) మేనేజర్ నుంచి శ్రీనుకు ఓ ఫోన్ వస్తుంది. తనతో ఓ హారర్ థ్రిల్లర్ సినిమా నిర్మిస్తానని చెప్పి.. ఓ కథను శ్రీను గ్యాంగ్ చేతిలో పెడతాడు. కాకపోతే ఆ కథను తాను కొన్న సంగీత్ మహల్‌లోనే చిత్రీకరించాలని షరతు పెడతాడు. ఆ కథ కోసం నాయికగా అంజలి (అంజలి)ని తీసుకోమని సూచిస్తాడు. వాళ్లంతా విష్ణు మాట ప్రకారమే సినిమాని ఆ మహల్‌లోనే తీసేందుకు సిద్ధమై అక్కడ అడుగు పెడతారు. మరి ఆ మహల్‌లోకి అడుగు పెట్టిన అంజలి, శ్రీను గ్యాంగ్‌కు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? విష్ణు తన సినిమాని ఆ మహల్‌లోనే చిత్రీకరించాలని ఎందుకు పట్టుబట్టాడు? తన చిత్రాన్ని అంజలి, శ్రీనుల చేతుల్లోనే ఎందుకు పెట్టాడు? వీళ్ల కోసం గీతాంజలి ఆత్మ మళ్లీ ఎందుకు తిరిగొచ్చింది? అన్నది మిగతా కథ. 'గీతాంజలి' చిత్ర విజయానికి ప్రధాన కారణం అందులోని భయం.. వినోదంతో పాటు చక్కటి ఎమోషన్సే. అయితే 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' విషయానికొస్తే.. కథలో బలమైన ఎమోషన్స్ ఎక్కడా కనిపించవు. పూర్తిగా వినోదాన్ని.. కొంత వరకు హారర్ ఎలిమెంట్స్‌ను నమ్ముకొని చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. ఇది ప్రేక్షకుల్ని అక్కడక్కడా భయపెడుతూనే ఆద్యంతం కడుపుబ్బా నవ్వించింది. నిజానికి ఇలా నవ్విస్తూ ఏ కథ చెప్పినా ప్రేక్షకులు లాజిక్కులు పట్టించుకోకుండా దాన్ని ఆస్వాదించే ప్రయత్నం చేస్తుంటారు. అదే ఈ చిత్ర విషయంలోనూ మరోసారి నిరూపితమవుతుంది. ఈ సీక్వెల్ కథ తొలి భాగంతో ముడిపడి ఉన్నప్పటికీ.. ఆ సినిమా చూడని వాళ్లకు సైతం తేలికగా అర్థమయ్యేలాగే ఉంటుంది. శ్రీను గ్యాంగ్‌కు విష్ణు సినిమా అవకాశం ఇవ్వడం.. దానికోసం వాళ్ల బృందంతో తను ఊటీకి వెళ్లడంతోనే అసలు కథ మొదలవుతుంది. ఇక ఆ తర్వాత వచ్చే సంగీత మహల్ ఎపిసోడ్ కథను హారర్ కోణంలోకి తీసుకెళు ంది. ఆ మహల్ చరిత్ర... అందులోని నటరాజశాస్త్రి కుటుంబ నేపథ్యం.. వాళ్లు దెయ్యాలుగా మారిన తీరు.. ఆ తర్వాత ఆ మహల్‌లో జరిగే ప్రేమజంటల హత్యలు.. అన్నీ థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయి. దీంతో ఆ దెయ్యాల కొంపలో శ్రీను, అంజలి గ్యాంగ్ సినిమా చిత్రీకరణ ఎలా జరుపుతారా? అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మొదలవుతుంది. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిరేకెత్తించేలా ఉంటాయి. నిజమైన దెయ్యాల్ని జూనియర్ ఆర్టిస్టలని శ్రీను అందర్నీ నమ్మించడం.. వాళ్లని మలయాళీ మెథడ్ ఆర్టిస్టులుగా భావించి అంజలి, అయాన్, కెమెరామెన్ కిల్లర్ నాని (సునీల్) వారితో వ్యవహరించే తీరు కడుపుబ్బా నవ్విస్తుంది. ముఖ్యంగా తన గదిలో ఉన్న ఆడ దెయ్యానికి ఎన్ని రకాలుగా ఏడవొచ్చన్నది సత్య చేసి చూపించిన తీరు హిలేరియస్‌గా పేలింది. అలాగే కిల్లర్ నానిగా దెయ్యం నటరాజ శాస్త్రితో సునీల్ చేసే హంగామా కూడా బాగా నవ్వులు పూయిస్తుంది. ÷-లకైమాక్స్ ముందు వరకు వీరి సినిమా చిత్రీకరణ సందడితోనే కథనమంతా సరదా సరదాగా సాగిపోతుంది. అంతా తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. ఇక అయాన్‌గా సత్య.. సినిమాటోగ్రాఫర్ నానిగా సునీల్ కడుపుబ్బా నవ్వించారు.వీరి పాత్రలు సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ తర్వాత సత్య మరింత చెలరేగిపోయాడు. తను తెరపై కనిపించిన ప్రతిసారీ థియేటర్ నవ్వులతో ఊగిపోతుంది. దెయ్యాలుగా రవిశంకర్, ప్రియ ఓవైపు భయపెడుతూనే.. మరోవైపు నవ్వించారు. ప్రతినాయకుడిగా విష్ణు పాత్రలో కనిపించిన రాహుల్ మాధవ్ నటన ఆకట్టుకుంటుంది. కోన వెంకట్ రాసుకున్న కథలో పెద్దగా మలుపులు, మెరుపులు లేవు. కాకపోతే దాన్ని వినోదభరితంగా తెరపై చూపించిన తీరు.. ట్రెండ్‌కు తగ్గట్లుగా రాసిన సంభాషణలు సినిమాకి కొత్తదనాన్ని అందించాయి. దర్శకుడిగా శివ తన పాత్రకు న్యాయం చేసే ప్రయత్నం చేశారు.

## మురుగుదాస్

## మూవీ పేరు సికిందర్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో ఓ మూవీ రానున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. రంజాన్ కానుకగా సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రానికి 'సికందర్'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. బాలీవుడ్ టాప్ స్టార్ సల్మాన్ ఖాన్, సౌత్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతోంది. రంజాన్ సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఎనౌన్స్ చేశారు మూవీ మేకర్స్. ఈ సినిమాకు సికందర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. సాజిద్ నదివాలా నిర్మిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది రంజాన్ పండుగకు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఇంకా ఎవరెవరు నటిస్తున్నారు, టెక్నికల్ టీమ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు.

## ఫ్యామిలీ స్టర్‌పై నెగెటివ్ ప్రచారం

## ఫిర్యాదు వార్తలను తోసిపుచ్చిన దేవరకొండ

'ఫ్యామిలీస్టార్'పై నెగెటివ్ రివ్యూలు ఇస్తున్న వారిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన వార్తలకు నటుడు విజయ్ దేవరకొండ స్పందించారు. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో ఇప్పటిది కాదన్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఎన్నో అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇదిలా ఉండగా, సినిమా విడుదలకు విజయ్ దేవరకొండపై విమర్శలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో పలువురు నెటిజన్లు ట్రోలింగ్ చేశారు. దీనిపై విజయ్ టీమ్ మాదాపూర్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసింది. ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ప్రతికూల కామెంట్స్ చేస్తున్నారని తెలిపింది. ఆ పోస్టుల ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలోనే విజయ్ సైతం పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారంటూ ఓ ఫొటో బుధవారం చక్కర్లు కొట్టింది. దీనిపై ఆయన్ని సంప్రదించగా.. ఆ ప్రచారంలో నిజం లేదని స్పష్టతనిచ్చారు. అది ఇప్పటి ఫొటో కాదని.. కొవిడ్ సమయంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు దిగినప్పటిదన్నారు.

## అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గుజరాత్

# ఉత్కంఠభరిత పోరులో చివరి బంతితో గెలుపు



అసాధ్యమనుకున్న విజయాన్ని గుజరాత్ తన ఖాతాలో వేసుకుంది. చివరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌పై గెలిచింది. దీంతో ఐపీఎల్ 17వ సీజన్‌లో రాజస్థాన్ తొలి ఓటమిని రుచిచూసింది. ఒకదశలో ఆ జట్టు విజయం ఖాయమని అంతా భావించారు. కానీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (72)తోపాటు సాయి సుదర్శన్ (35), రషీద్ ఖాన్ (24?), రాహుల్ తెవాతియా (22) రాణించడంతో గుజరాత్ విజయం సాధించింది. అయితే ఇందులో రషీద్ ఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. వ్యక్తిగత ప్రదర్శనతో జట్టు విజయం సాధిస్తే ఆ అనుభూతి చాలా బాగుంటుంది. ఎలా ఆడాలని భావించానో అదేవిధంగా బ్యాటింగ్ చేశా. గత మూడు- నాలుగు నెలల ముందు వరకు నేను పెద్దగా బౌలింగ్ చేయలేదు. బంతిపై కాస్త గ్రిప్‌ను కూడా కోల్పోయినట్లు భావించా. అయితే, గుజరాత్ ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొనడంతో మళ్లీ లయను అందుకోగలిగా. బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌ను ఆస్వాదించా అని రషీద్ ఖాన్ తెలిపాడు. అతడు బౌలింగ్‌లో 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. బ్యాటింగ్‌లోనూ జట్టును గెలిపించడంతో అతడికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే వ్యాఖ్యలకు గిల్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. మీరంతా చాలా బాగా ఆడారు. మీ ఖాతాలో రెండు పాయింట్లు చేరాయి. అయితే, ఇంకాస్త ముందుగానే గెలవాల్సిన మ్యాచ్‌ను చివరి వరకూ తీసుకెళ్లారని కొందరు అనుకుంటున్నారు. అయితే, నేడు విజయం సాధించడంపై అభినందనలు అని హర్షా భోగ్లే అన్నారు. కెప్టెన్ గిల్ మాట్లాడుతూ.. మేం బరిలో ఉన్నప్పుడు ఎంతటి లక్ష్యమైనా సురక్షితం కాదని గుర్తుంచుకోవాలి. చివరి మూడు ఓవర్లలో 45 పరుగులు చేయాల్సిన తరుణమది. పెద్ద కష్టమేం కాదు. అలాంటి మైండ్‌సెట్‌తో ఆడాం. గణాంకాల ప్రకారం క్రీజ్‌లోని ఇద్దరు బ్యాటర్లు ఒక్కొక్కరు 9 బంతుల్లో 22 పరుగులు చేస్తే సరిపోతుంది. అందులో ఒకరు ఇంకాస్త దూకుడుగా ఆడితే మరింత సులువుతుంది. ఓవర్‌లో రెండు లేదా మూడు బంతులను ఎటాక్ చేస్తే చాలు. రషీద్ ఖాన్, రాహుల్ తెవాతియా అదే చేశారు. చివరి బంతికి రషీద్ ఖాన్ ఫోర్ కొట్టడం అద్భుతం. గత మ్యాచ్‌లోనూ 50 శాతం వరకు మేం ఆధిపత్యం ప్రదర్శించాం. చివర్లో ఇబ్బంది పడి దానిని కోల్పోయాం. ఈసారి మాత్రం రషీద్ ఖాన్ మ్యాచ్‌ను గెలిపించాడు. అతడు అద్భుతమైన ప్లేయర్. ఇలాంటి క్రికెటర్ ఉండాలని ప్రతి జట్టూ కోరుకుంటుంది" అని గిల్ వ్యాఖ్యానించాడు. మేం బౌలింగ్‌లో కొన్ని పరుగులను అదనంగా ఇచ్చాం. కానీ, బ్యాటింగ్‌లో మాత్రం మా వాళ్లు అద్భుతంగా రాణించారు. చివరికి విజయం సాధించగలిగాం. పవర్ ప్లేలో ఎక్కువ పరుగులు చేయాలని ముందే అనుకున్నాం. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో ఆందోళనకు గురయ్యాం. బ్యాటింగ్ చేయడం ఇక్కడ అంత సులువేం కాదు. చివర్లో మా హిట్టర్లు దూకుడుగా ఆడి పరుగులు రాబట్టారు. ఇలాంటి సమయంలో మాకు ఈ విజయం అత్యంత కీలకం. మున్ముందూ ఇదే ఊపును కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం అని సాయి సుదర్శన్ తెలిపాడు.

## టీ20 ప్రపంచకప్‌లో ఆడకూడదని ఛాన్స్‌లు ఇవ్వట్లేదట



టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభం కానుంది. దీంతో ఐపీఎల్‌లో ఆడే చాలా మంది ఆటగాళ్ల ప్రదర్శనపై ప్రత్యేక దృష్టి ఉంది. టీమ్ ఇండియా పరంగా చూస్తే, గత ఏడాది కాలంలో ఐపీఎల్ నుంచి అంతర్జాతీయ క్రికెట్ వరకు అరంగేట్రం చేసి ఆకట్టుకున్న ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. వారిలో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ ఒకరు. అతను టీ20 ప్రపంచ కప్‌నకు కీపర్-బ్యాట్స్‌మన్ (ఫినిషర్) పాత్రకు పోటీదారుగా పరిగణించబడ్డాడు. అయితే అతను ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో పెద్దగా ప్రతిభ చూపలేదు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ ఉద్దేశపూర్వకంగానే జురెల్‌కు అవకాశాలు ఇవ్వడం లేదనే ఆరోపణలు మొదలయ్యాయి. ఈ ఆరోపణల్లో నిజం ఎంతన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.ధృవ్ జురెల్ గత ఐపీఎల్ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చాడు. కానీ వేగవంతమైన ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా తనదైన ముద్ర వేశాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ వికెట్‌కీపర్ కం బ్యాట్స్‌మన్ ఫిబ్రవరి-మార్చిలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కీపర్‌గా ఫీల్డింగ్ చేశాడు. అక్కడ అతను నాల్గవ టెస్టులో స్టార్‌గా నిరూపించుకున్నాడు. అప్పటి నుంచి ఐపీఎల్, ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌లో అతడ్ని చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ, ఇప్పటి వరకు పెద్దగా కనిపించలేదు. అయితే సంజూ శాంసన్ వల్ల జురేల్ అవకాశాలు పొందలేకపోతున్నాడు? ముందుగా ఇలాంటి ఆరోపణలు ఎందుకు చేస్తున్నారో తెలుసుకోవాలి? సోషల్ మీడియాలో చాలా మంది వినియోగదారులు సంజు శాంసన్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఎందుకంటే సంజూ %u%20 ప్రపంచ కప్‌లో తన స్థానాన్ని కాపాడుకోవాలని కోరుకుంటున్నాడని, అతనికి ధృవ్ నుంచి పోటీ ఉందని విశ్వసిస్తున్నాడు. నిజానికి, ఇద్దరు ఆటగాళ్లు వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్, ఫినిషర్‌గా టీమ్ ఇండియాలో చోటు సంపాదించగలరు. ఇలాంటి పరిస్థితుల్లో వీరిద్దరూ ఒకే చోట పోటీ చేయడంలో ఇబ్బందులు మొదలయ్యాయి. ఇంతకీ ఈ కారణంగానే ధృవ్ జురెల్‌కి సంజు ఎక్కువ అవకాశాలు ఇవ్వడం లేదంటారా? నిజంగా తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు ఇలాంటివి చేస్తున్నాడా? రాజస్థాన్ ఈ సీజన్‌లో ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడింది. ధృవ్ మొత్తం ఐదింటిలో ప్లేయికంగ్ 11లో ఆడాడు. అయితే, శాంసన్ ప్రతిసారీ కీపింగ్ చేశాడు. అయితే ఇదేమీ కొత్త విషయం కాదు. జోస్ బట్లర్ వంటి గొప్ప కీపర్ ఉన్నప్పటికీ, ఈ బాధ్యతను శాంసన్ తీసుకుంటాడు. ఎందుకంటే ఇది అతనికి ఆటను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. అన్నింటిలో మొదటిది, బ్యాటింగ్ ఆర్డర్ కెప్టెన్ మాత్రమే కాకుండా, ప్రధాన కోచ్ ద్వారా కూడా నిర్ణయించబడుతుందని అర్థం చేసుకోవాలి. ఇటువంటి పరిస్థితిలో, జురెల్ ఎప్పుడు బ్యాటింగ్ చేయాలనేది శాంసన్ ఒక్కడి నిర్ణయం కాదు. జురెల్ ఈ 5 ఇన్నింగ్స్‌లలో 3లో బ్యాటింగ్ చేసే అవకాశాన్ని పొందాడు. అందులో అతని స్కోర్లు 20 (12 బంతులు), 20 (12 బంతులు), 2 (3 బంతులు) ఉన్నాయి. అతను ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లతో ప్లేయింగ్ 11లో ఉన్నా.. బ్యాటింగ్ చేసే అవకాశం రాలే. వాస్తవానికి, ఆ రెండు మ్యాచ్‌ల కారణంగా ప్రశ్నలు తలెత్తాయి. ఇందులో జట్టు ప్రారంభంలో వికెట్లు కోల్పోయినప్పటికీ, జురెల్ స్థానంలో రవిచంద్రన్ అశ్విన్ ఐదవ ర్యాంక్‌కు ప్రమోట్ అయ్యాడు. ఇందులో, జురెల్ ఇప్పటికీ ఢిల్లీపై బ్యాటింగ్ చేసి 20 పరుగులు చేశాడు. కానీ, ముంబైపై అవకాశం లభించలేదు. అంతకుముందే, శుభమ్ దూబే వచ్చాడు. దీనికి విరుద్ధంగా, ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో 14వ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన తర్వాత కూడా, ధృవ్ 18వ ఓవర్‌లో ఔట్ కాగా, %=జదీ%పై ఛేజింగ్‌లో ఉండగా, 26 బంతుల్లో 29 పరుగులు కావాల్సిన సమయంలో, క్రీజులోకి వచ్చిన జురెల్ అవుట్ అయ్యాడు. కేవలం 3 బంతులు మాత్రమే ఆడాడు. అంటే జురెల్ వేగంగా పరుగులు సాధించగలడని స్పష్టంగా అర్థమవుతుంది. అయితే అతనికి సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడే అవకాశం వచ్చినప్పుడల్లా అతను విఫలమయ్యాడు. అంటే చివరి ఓవర్లలో తనకు లభించిన ఫినిషర్ పాత్రను బట్టి జురెల్‌ని వాడుకుంటున్నారని, అతడిని ఎలాగైనా అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోందన్న ఆరోపణలు నిరాధారంగా కనిపిస్తున్నాయని మరికొందరు అంటున్నారు.

## టీమిండియాలో సీత, గీత ఎవరో తెలుసా..!

టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. జట్టులోని గీత, సీత పేర్ల గురించి తెలిపారు. ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్ భారత జట్టులోని సీత-గీత అని అన్నారు. వారిద్దరు ప్రతి పనిని కలిసి చేయడానికి ఇష్టపడతారని కోహ్లీ చెప్పారు. ఈ యువ ఆటగాళ్లిద్దరూ గ్రౌండ్ లో ఉన్నప్పుడు వీరి మధ్య ప్రత్యేక సంబంధం, సోదర భావం ఉంటుందని తెలిపారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్, డాషింగ్ ఓపెనర్ ఒకరికొకరు చాలా ఇష్టపడతారన్నారు. ఇటీవలి కాలంలో వీరిద్దరూ టీమిండియాకు వివిధ ఫార్మాట్లలో ఆడారు. భారత జట్టు సుదీర్ఘ పర్యటనలో ఉన్నప్పుడు, గిల్-కిషన్ ఒకరికొకరు ఫ్రెండ్లీగా ఉంటూ ఎంజాయ్ చేశారని చెప్పుకొచ్చారు. విరాట్ కోహ్లి గిల్, కిషన్‌ల మధ్య ప్రేమానురాగాలను వివరిస్తూ.. ఇద్దరూ కవలలుగా కనిపిస్తారని అన్నారు. డిన్నర్ టైమ్ అయినా, టీమ్ మీటింగ్ అయినా కిషన్-గిల్.. ఒకరికొకరు ఎంజాయ్ చేస్తుంటారు. కాబట్టి ఇద్దరినీ వేరు చేయడం కష్టం.. ఇద్దరూ కలిసి కనిపిస్తారని కోహ్లీ అన్నారు. ఇషాన్, శుభ్‌మాన్ ఎప్పుడూ చాలా ఫన్నీగా ఉంటారు. వారి మధ్య ఏం జరుగుతుందో తనకు తెలియదని.. ఎక్కువ చెప్పలేం, కానీ ఈ ఇద్దరూ టూర్‌లలో ఒంటరిగా ఉండలేరని కోహ్లీ చెప్పారు. మనం తినడానికి బయటికి వెళితే వాళ్లిద్దరూ వస్తారు.. కలిసి కనిపిస్తారు. తాను వారిద్దరిని ఒంటరిగా చూడలేదని.. వారిద్దరూ చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అని విరాట్ కోహ్లీ తెలిపారు.అయితే.. ఈ ముగ్గురు క్రికెటర్లు పటిష్ట ప్రదర్శన చేసి టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టులో చోటు దక్కించుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. గిల్, కోహ్లీ బ్యాట్‌తో అద్భుతంగా ప్రదర్శన చేస్తుండటంతో ఆరెంజ్ క్యాప్ రేసులో ముందున్నారు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ ఆరెంజ్ క్యాప్ ధరించాడు. ఇషాన్ కిషన్ కొన్ని మంచి ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ.. ఇంకా మెరుగైన ప్రదర్శనను కొనసాగించాలని భావిస్తున్నారు.

## సంజూ శాంసన్‌కు భారీ జరిమానా..!

ఐపీఎల్ 2024 22వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మూడు వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి మూడో లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. లీగ్‌లో అజేయంగా నిలిచిన రాజస్థాన్ రాయల్స్‌కు కూడా తొలి ఓటమి ఎదురైంది.

రాజస్థాన్ ఇచ్చిన 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన టైటాన్స్ చివరి ఐదు ఓవర్లలో 30 బంతుల్లో 73 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. 20వ ఓవర్ చివరి బంతికి రషీద్ ఖాన్ బౌండరీ బాది జట్టును విజయం అంచున చేర్చాడు. ఐపీఎల్ 2024 22వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మూడు వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి మూడో లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. లీగ్‌లో అజేయంగా నిలిచిన రాజస్థాన్ రాయల్స్‌కు కూడా తొలి ఓటమి ఎదురైంది. రాజస్థాన్ ఇచ్చిన 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన టైటాన్స్ చివరి ఐదు ఓవర్లలో 30 బంతుల్లో 73 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. 20వ ఓవర్ చివరి బంతికి రషీద్ ఖాన్ బౌండరీ బాది జట్టును విజయం అంచున చేర్చాడు. ఓటమి పాలైనప్పటికీ, రాయల్స్ పట్టికలో అగ్రస్థానంలో కొనసాగింది. అయితే, ఈ మ్యాచ్‌లో కెప్టెన్ సంజూ శాంసన్ తప్పిదానికి బీసీసీఐ కఠిన చర్యలు తీసుకుంది. దీని ప్రకారం మ్యాచ్ ఫీజుగా సంజూ రూ.12 లక్షల పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. నిజానికి గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్‌ను కొనసాగించినందుకు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు జరిమానా పడింది. ఈ సీజన్‌లో సంజుకు ఇదే తొలి తప్పిదం. దీంతో శాంసన్‌కు రూ.12 లక్షల జరిమానా విధించారు. మ్యాచ్ గురించి చెబుతూ.. స్లో స్టార్ట్ అయినప్పటికీ ఆర్ఆర్ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం. జట్టు కెప్టెన్ శాంసన్ కేవలం 38 బంతుల్లో అజేయంగా 68 పరుగులు చేయగా, రియాన్ పరాగ్ కూడా 48 బంతుల్లో 76 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడటంతో రాజస్థాన్ రాయల్స్ 3 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది.

## శుభమన్ గిల్ ఖాతాలో మరో రికార్డు

గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్‌మన్ గిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సరికొత్త రికార్డు సృష్టించాడు. 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న పిన్న వయస్కుడిగా నిలిచాడు. కేవలం 24 ఏళ్ల 215 రోజుల్లో గిల్ ఈ ఘనత సాధించాడు. తద్వారా రన్‌మెషిన్, %=జదీ% స్టార్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును ఈ యువ క్రికెటర్ బద్దలు కొట్టాడు. విరాట్ మూడువేల పరుగుల మార్క్‌ను 26 ఏళ్ల 186 రోజుల్లో సాధించాడు. ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో శుభమన్ గిల్ మరో రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 3000 పరుగులు సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా గిల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ 80 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని సాధించగా.. గిల్ 94 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇటీవల భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిన శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ప్రదర్శన, నిలకడయిన ఆటతో రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదే అతడిని ప్రముఖ క్రికెటర్ల సరసన చేరేలా చేసింది. తక్కువ ఇన్నింగ్స్‌లో 3,000 పరుగుల మైలురాయిని చేరుకోవడంలో క్రిస్ గేల్, కేఎల్ రాహుల్, జోస్ బట్లర్ వంటి వారి సరసన నిలిపింది. గిల్ ఐపీఎల్‌లో రాణించడమే కాకుండా, దేశం తరఫున ఆడే సిరీస్‌లలో సైతం అద్భుతమైన ఆటతో తాజాగా టీ20ల్లో 4వేల పరుగుల మైలురాయిని కూడా అధిగమించాడు. 2022లో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ తరఫున అరంగేట్రం చేసిన అతను ఆ జట్టుకు కీలక ఆటగాడిగా మారాడు. ఇప్పటివరకు గుజరాత్ తరఫున గిల్ 1,500 పరుగులు చేశాడు. గుజరాత్ జట్టు విజయానికి కీలకమైన ఇన్నింగ్స్, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలతో దూసుకెళ్తున్నాడు. ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్‌కు వెళ్లడంతో ఈ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించాడు.

## డిఆర్ఎస్ అప్పీల్ ను చూడకుండా కుల్దీప్ సేన్ ను అడ్డుకున్న రియాన్ పరాగ్..!

ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, 24వ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ కు చెందిన రియాన్ పరాగ్, కుల్దీప్ సేన్ మధ్య మైదానంలో ఒక ఫన్నీ ఇన్సిడెంట్ జరిగింది.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. గుజరాత్ టైటాన్స్ ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో చివరి బంతి వరకు మ్యాచ్ ను తీసుకొచ్చి విజయాన్ని అందుకుంది. గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో తొమ్మిదో ఓవర్ లో.. గుజరాత్ బాట్స్మెన్ సాయి సుదర్శన్ స్కూప్ షాట్‌కు ప్రయత్నించాడు. అది తప్పిపోయిన బంతి అతని ప్యాడ్ లను తాకింది. కుల్దీప్ సేన్ వెంటనే అప్పీల్ చేసినా అంపైర్ కదలకుండా ఉండిపోయాడు. దాంతో కెప్టెన్ సంజూ శాంసన్ వెంటనే రివ్యూను ఎంచుకున్నాడు. ఇక రీప్లేలను పరిశీలిస్తున్నప్పుడు., పిచ్ కి దగ్గరగా నిలబడిన పరాగ్ , ఊహించని విధంగా సేన్ స్క్రీన్ ను చూడకుండా అడ్డుకున్నాడు. రివ్యూ ఫలితాన్ని చూసే అవకాశాన్నికుల్దీప్ సేన్ కి నిరాకరించాడు. 'తూ మత్ దేఖ్, తు మత్ దేఖ్' (మీరు చూడకండి, మీరు చూడకండి) అని పరాగ్ చెప్పడం అక్కడ క్లియర్ గా కనిపించింది. ఇక రీప్లేలో చివరికి మూడు ఎరుపు రంగులు కనిపించడంతో.. సాయి సుదర్శన్ వెనుతిరిగారు. ఇక సాటి ఆటగాడు ధృవ్ జురెల్ తో పాటు పరాగ్ , కుల్దీప్ సేన్ అందరూ వికెట్ పాపడడంతో తెగ ఎంజాయ్ చేసారు. ఇక ఈ మ్యాచ్ చివరి వరకు కూడా చాలా హెూరాహెూరీగా సాగింది. 197 పరుగుల టార్గెట్ ను గుజరాత్ టైటాన్స్ తన ఇన్నింగ్స్‌లో మొదటగా కాస్త నెమ్మదిగా ఇన్నింగ్స్ ని ఆరంభించి., రానురాను స్పీడ్ పెంచడంతో చివరకి విజయాన్ని అందుకున్నారు. ఇకపోతే, ఆఫ్ఘనిస్తాన్ ఆల్-రౌండర్ రషీద్ ఖాన్ కేవలం 11 బంతుల్లో అజేయంగా 24 పరుగులు చేసి, మ్యాచ్ చివరి బంతికి బౌండరీతో ప్రేక్షకులకి థ్రిల్లింగ్ విక్టరీని అందించాడు. ఇక రషీద్ ఖాన్ ఆల్ రౌండ్ ప్రదర్శనకు, అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. దింతో ఈ సీజన్ లో రాజస్థాన్‌కు మొదటి ఓటమిని చవి చూసింది.

## ముంబై జట్టులోకి హార్విక్ దేశాయ్

ఐపీఎల్ 17వ సీజన్ లో భాగంగా బిగ్ ఫైట్ జరగనుంది. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా గెలిచిన ముంబై ఇండియన్స్ వారి సొంత మైదానమైన వాంఖడేలో స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలబడుతుంది. ముంబై ఇండియన్స్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో.. ఒక్క మ్యాచ్ లో విజయం సాధించింది. మిగతా మ్యాచ్ లు ఓటమి పాలైంది. ఈ క్రమంలో.. జట్టు విజయం కోసం పరితపిస్తుండగా.. ఓ యువ ఆటగాడిని రంగంలోకి దింపుతుంది. విష్ణు వినోద్ స్థానంలో హార్విక్ దేశాయ్ జట్టులోకి రానున్నాడు.వాస్తవానికి.. విష్ణు వినోద్ ఎడమ చేతికి గాయమై ఈ సీజన్‌కు దూరంగా ఉన్నాడు. అతను త్వరగా కోలుకోవాలని ముంబై ఇండియన్స్ ఆకాంక్షించారు. కాగా.. అతని స్థానంలో సౌరాష్ట్ర కుడిచేతి వాటం కలిగిన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్‌ను జట్టులోకి తీసుకున్నారు. హార్విక్ దేశాయ్ భారత్ తరపున అండర్-19 ప్రపంచకప్ కూడా ఆడాడు. ఈ క్రమంలో.. హార్విక్ దేశాయ్ ముంబై ఇండియన్స్‌లో చేరడాన్ని ధృవీకరిస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియాకు తెలిపింది.ముంబై ఇండియన్స్.. సౌరాష్ట్ర వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ హార్విక్ దేశాయ్‌ను జట్టులోకి తీసుకున్నట్లు ఐపీఎల్ తెలిపింది. కాగా.. హార్విక్ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో సెంచరీలు సాధించాడు. అతను 2018లో ప్రపంచ కప్ గెలిచిన ఇండియా అండర్-19 జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ ప్రపంచకప్‌లో విన్నింగ్ రన్స్ ఇతడే కొట్టాడు. అంతేకాకుండా.. 2023 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 175 స్ట్రైక్‌రేట్‌తో 336 పరుగులు చేశాడు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com